సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ కోటేశ్వరావు

ఆగని వలసలు...

- వలస పిల్లల కోసం 17 హాస్టళ్లు మంజూరు - మండలంలో అత్యధికంగా వలసలు

ప్రజాశక్తి - తుగ్గలి

తుగ్గలి మండలంలోని గ్రామాలలో జాతీయ ఉపాధి హామీ పథకం అందరికీ పని కల్పించకపోతవడం వలన వలసల వెళు న్నారు. జాబ్‌కార్డు ఉన్న వారికి నిర్దేశించిన పనిదినాలు అయిపోయిన వారంతా వసలు వెళ్తున్నారు. నిర్దేశించిన పనిదినాలు పెంచడంలో అధికారులు విఫలమవుతున్నారు. అయితే పనులు ఉన్నచోట కూడా కూలిగిట్టుబాటు కాకపోవడం ప్రధాన కారణంగా చెప్పవచ్చు. మండలంలో దాదాపు 3,000 మందికి పైగా ఇప్పటికే వలసలు వెళ్లారని అధికారులు చెబుతున్నారు. వారి పిల్లల కోసం మండలంలోని వివిధ గ్రామాలలో 17 సీజనల్ హాస్టళ్లను సమగ్ర సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. గ్రామాలలో వలసలు ఎక్కువగా ఉన్నాయని అందుకు కూలీల పిల్లలు సీజనల్ హాస్టల్లో ఉండాలని ప్రభుత్వం లక్ష్యం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన జాతీయ ఉపాధి హామీ పథకంలో పనుల కల్పించినా తుగ్గలి మండలం అని అధికారులు నివేదికలో తేల్చారు. మండలంలో ఎక్కువగా వలసలు ఉన్నాయని కచ్చితంగా వారి పిల్లలకి వసతి గృహాలు ఏర్పాటు చేసి వారికి విద్యను అభ్యసించాలని జిల్లా అధికారులు వలస కూలీల పిల్లలకు జిల్లాలోని అత్యధికంగా 17 సీజనల్ హాస్టలను ఏర్పాటు చేశారు. మండలంలో చెన్నంపల్లి, ఎద్దులదొడ్డి, ఎర్రగుడి, జొన్నగిరి, కోతికొండ, మామిళ్ళకుంట, పగిడిరాయి, పెండేకల్లు, రాంపల్లి,శభాష్ పురం గ్రామాలలో మాత్రమే హాస్టళ్ల ఏర్పాటు చేశారు. రాతన, తుగ్గలి, గిరిగేట్ల, ముక్కెళ్ళ, మారెళ్ల, రాంకొండ తదితర గ్రామాలలో కూడా వలస కూలీలు సుధీర ప్రాంతాలకు వలస వెళ్లారు. జిల్లా అధికారుల స్పందించి వలస వెళ్లిన అన్ని గ్రామాల్లో సీజనల్ హాస్టళ్ల ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

తుగ్గలి మండలంలో వలస వెళ్తున్న కూలీలు

జాబు కార్డు ఉన్న వారందరికీ ఉపాధి

- ఎపిఒ రామకృష్ణ

మండలం పరిధిలోని అన్ని గ్రామాలలో కూలీలకు జాబ్ కార్డు ఉంటే వారందరికీ అడిగిన వెంటనే ఉపాధి పనులు కల్పిస్తున్నామని అన్నారు. పని దినాలు అయిపోయిన వారు మాత్రమే వలసలు వెళుతున్నారు. పని దినాలు ఉన్న వారందరికీ తక్షణమే ఉపాధి పనులు కల్పిస్తాం.

డిసెంబర్ 21 నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

- ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలి - కలెక్టర్ కోటేశ్వరావు

ప్రజాశక్తి-ఆలూరు

డిసెంబర్ 21 నాటికి గృహ ప్రవేశాలు చేసేలా వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ పి.కోటేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శనివారం ఆలూరు పట్టణ శివారులోని జగనన్న కాలనీ లే అవుట్‌లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాల పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జగనన్న కాలనీ లే అవుట్‌లో 31 ఇళ్లు మంజూరు కాగా వాటిలో 16 ఇళ్లు మొదలు పెట్టారని తెలిపారు. ఇంకా 15 ఇళ్లు లబ్ధిదారులు ఎందుకు మొదలు పెట్టలేదని ఇన్‌ఛార్జీ తహశీల్దార్ మల్లికార్జున, సచివాలయ ఇంజినీరింగ్ సిబ్బందిని ప్రశ్నించారు. తహశీల్దార్ స్పందిస్తూ... ఆ 15 ఇళ్లకు సంబంధించి ఒంటరి మహిళలు, వృద్ధులు కావడం వల్ల కట్టుకోలేక పోతున్నారని వివరించారు. కలెక్టర్ వెంటనే స్పందించి... ఇసుక, సిమెంట్, స్టీల్ అన్నీ అందుబాటులో ఉన్నాయని, ఎవరినైనా మేస్త్రీని మాట్లాడి ఇళ్లు నిర్మించాలని సూచించారు. మేస్త్రీకి అకౌంట్ ఓపెన్ చేయించి, లబ్ధిదారులతో మ్యాపింగ్ చేయించాలని తెలిపారు. వారం రోజుల్లో ఈ 15 ఇళ్లను మొదలు పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లే అవుట్‌లో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకుకు సంబంధించిన పనులు మొదలు పెట్టాలని ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ శాంతన్నను ఆదేశించారు. అనంతరం 1, 2వ సచివాలయాలను తనిఖీ చేసి సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలో విజిటర్స్, ఉద్యోగుల మూవ్‌మెంట్ రిజస్టర్స్‌ను పరిశీలించారు. రైతులకు సంబంధించిన ఈ-క్రాప్, పిఎం కిసాన్, రైతు భరోసా, పంటల చీడ పురుగులపై రైతులకు అవగాహన కల్పించి సేవలందించాలని తెలిపారు. వాలంటీర్లు తప్పనిసరిగా బయోమెట్రిక్ వేయాలని, సిబ్బంది 5 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని ఆదేశించారు. ఇన్‌ఛార్జీ తహశీల్దార్ మల్లికార్జున, ఆర్‌ఐ బస్సన్న గౌడ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వికేంద్రీకరణతోనే అభివృద్ధి

- చంద్రబాబు ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- న్యాయ రాజధానిని వ్యతిరేకిస్తే ద్రోహిగా మిగులుతావ్
- మంత్రి గుమ్మనూరు జయరాం, ఎంపీ సంజీవ్ కుమార్, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లా పర్యటన నేపథ్యంలో చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని జిల్లా ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని లేదంటే సీమ ద్రోహిగా మిగులుతావని కార్మికశాఖమంత్రి గుమ్మనూరు జయరాం, ఎంపి సంజీవ్ కుమార్, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. శనివారం వైసిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కర్నూలు పర్యటనలో చంద్రబాబు న్యాయవాదులను, విద్యార్థులను, న్యాయ రాజధాని సాధన జెఎసి సభ్యులను అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. 40 ఏళ్ళ రాజకీయ అనుభవం ఉండి రాయలసీమ ప్రజల ఓట్లతోనే అందలమెక్కి శ్రీబాగ్ ఒప్పందం గురించి తెలిసి కూడా రాయలసీమ ప్రజలకు తీరని అన్యాయం చేసిన వ్యక్తి చంద్రబాబు అని ఆరోపించారు. వైసిపి అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం మూడు రాజధానులు ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని అన్నారు. ఇంకా ఎన్ని సంవత్సరాలు ఈ కర్నూలు ప్రాంత ప్రజలు వలస ప్రాంతంగా బతకాలని, మా ప్రజలకు ఆత్మగౌరవం ఉందని న్యాయ రాజధాని మా హక్కు అని అన్నారు. ఒక రాజధాని ద్వారా ఒక ప్రాంతం మాత్రమే అభివృద్ధి చెందుతుందని మూడు రాజధానుల ద్వారా అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. తప్పు తెలుసుకొని చంద్రబాబు న్యాయ రాజధానికి మద్దతు తెలపాలన్నారు. లేదంటే సీమ చరిత్రలో చంద్రబాబు ద్రోహిగా మిగిలిపోతారన్నారు. జిల్లాలో టిడిపి తుడిచిపెట్టుకు పోవడం ఖాయమని హెచ్చరించారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.మద్దయ్య, జెడ్‌పిటిసి కిట్టు, వైసిపి యువ నాయకుడు హనుమంత రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

మాట్లాడుతున్న కెవిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఇందిరా శాంతి

వీరవనితలు ఇందిరాగాంధీ, ఝాన్సీ లక్ష్మీబాయి

- జయంతి సభలో వక్తలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

దేశ సేవలో తమ ప్రాణాలర్పించిన ఇందిరాగాంధీ, స్వాతంత్ర్య సమర యోధురాలు, వీరవనిత ఝాన్సీ లక్ష్మీబాయి సేవలు వెలకట్టలేనివని కెవిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా శాంతి అన్నారు. కర్నూలు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శనివారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఇందిరా గాంధీ, ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కెవిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా శాంతి, ఎస్‌టిబిసి కళాశాల ప్రిన్సిపల్ ఆర్.ప్రశాంతి శ్యామ్, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కుమారి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎస్.మహబూబ్ బాషా, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు మద్దూర్ సుభాష్ చంద్రబోస్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.ప్రకాష్ పాల్గొన్నారు. డాక్టర్ ఇందిరా శాంతి మాట్లాడుతూ... ఇందిరా గాంధీ మొదటి మహిళా ప్రధానమంత్రిగా దేశంలో ఎన్నో సంస్కరణలు తెచ్చారన్నారు. అంకితభావంతో, క్రమశిక్షణతో, సాధ్యాసాధ్యాలతో నిర్ణయాలను తీసుకుని సమర్థవంతంగా దేశాన్ని పరిపాలించారన్నారు. డిప్యూటీ లైబ్రేరియన్ వి.పెద్దక్క విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. సహాయ గ్రంథాలయ అధికారి వజ్రాల గోవిందరెడ్డి, గ్రంథాలయాధికారులు ఎస్. బాషా, చంద్రమ్మ, నసీమాబీ, గ్రంథాలయ సిబ్బంది మగ్బూల్‌బాష, రాజు, సుదర్శన్, ఉమ, భాస్కర్, ఈశ్వరమ్మ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రతిపక్ష నేతకు నిరసనలా..?

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

రాజకీయాల రూపు రేఖలు రోజురోజుకూ మారుతూనే ఉన్నాయి. చిత్ర, విచిత్రంగా తయారయ్యాయి. ఎవరైనా వ్యక్తులు, సంఘాలు, పార్టీలు తమ సమస్యల పరిష్కారం లేదా డిమాండ్ల సాధనకు అధికార పక్షంతో పోరాడతాయి. ముఖ్యమంత్రో, మంత్రో లేదా ఎవరైనా ప్రజా ప్రతినిధి వస్తున్న సందర్భంగా నిరసనలు చేపడతారు. అడ్డుకునే ప్రయత్నాలు కూడా చేస్తారు. వైసిపి నాయకులు మాత్రం 'మా రూటే సపరేటు' అనేలా వ్యవహరించారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు మూడురోజుల పాటు జిల్లాలో పర్యటించారు. మూడురోజులూ చంద్రబాబు పర్యటనలో వైసిపి నాయకులు నిరసన తెలిపారు. అడ్డుకునేందుకు కూడా ప్రయత్నించారు. తొలి రోజు పత్తికొండ వద్ద, రెండో రోజు ఎమ్మిగనూరు శివ సర్కిల్‌లో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. మూడోరోజు ఏకంగా టిడిపి జిల్లా కార్యాలయం ముందే మకాం పెట్టేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా నిరసన తెలిపే హక్కు ఉంది. కానీ వైసిపి నాయకులు డిమాండ్ చేసింది మూడు రాజధానులకు చంద్రబాబు మద్దతు ఇవ్వాలని.. ప్రతిపక్ష నాయకునితో పని లేకుండా అమలు చేసే లేదా చేయించుకునే అవకాశం అధికార పక్షానికి ఉంటుంది. అది తేలీదో ఏమో వైసిపి నాయకులు ప్రతిపక్ష నాయకుని అడ్డుకున్నారు. ఇదంతా విన్న ప్రతి ఒక్కరూ ఏంటి ఈ విచిత్రం అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

మరో షాక్ : కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులకు 'స్మార్ట్' షాక్ ఇచ్చేందుకు సమాయాత్తమవుతోంది. ఆర్డిఎస్ఎస్ పథకం కింద డిస్కంల పరిధిలో 2025 నాటికి దశలవారీగా ప్రీపెయిడ్ మీటర్లు ఏర్పాటు దిశగా అడుగులు వేసేందుకు సిద్ధపడుతున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రీ పెయిడ్ విధానం త్వరలో అమలులోకి రానుంది. కరెంటుకు ముందుగా రీచార్జి చేసుకోవాల్సి ఉంటుంది. అప్పుడే కరెంట్ సరఫరా అవుతుంది. లేకుంటే కరెంట్ కట్ కానుంది. ఇందుకోసం ఇక ప్రతీ వినియోగదారుడు తప్పనిసరిగా ప్రీ పెయిడ్ మీటర్లు పెట్టుకోవాల్సి ఉంటుంది. రీచార్జి లేకపోతే ఇంటికి కరెంట్ సరఫరా నిలిచిపోనుంది.

పడిన టమోటా : టమోటా ధర పతనం అవుతూనే ఉంది. టమోటా ధర పతనం కావడంతో రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. పత్తికొండ టమోటా మార్కెట్లోని కిలో రూపాయి కంటే తక్కువ పలకడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మార్కెట్లోని వ్యాపారులు సిండికేట్ అయి రైతులను మోసం చేస్తున్నారని రైతులు బోరున విలపిస్తున్నారు. జత గంప (30 కిలోలు) రూ.20 పలకడంతో కష్టించి సాగు చేసిన రైతులకు రవాణా ఖర్చులు కూడా రావడం లేదు.

సీమ అభివృద్ధికి తీర్మానాలు : అత్యంత వెనుకబడి రాయలసీమ సమగ్రాభివృద్ధి కోసం ఐక్య ఉద్యమాలు చేపట్టాలని సిపిఎం రాయలసీమ సదస్సులో తీర్మానించారు. 'రాయలసీమ సమగ్రాభివృద్ధి-ఆటంకాలు' అన్న అంశంపై సిపిఎం ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాలోని గుంతకల్లు పట్టణంలో రెండురోజుల పాటు సదస్సు జరిగింది. రెండు రోజుల పాటు సాగిన సదస్సుల్లో రాయలసీమ వెనుకబాటు తనం, సమగ్రాభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పది అంశాలపై తీర్మానాలు చేశారు.

క్రీడాకారులతో ఒలంపిక్ సంఘం ప్రతినిధి విజయకుమార్ ,తదితరులు

షూటింగ్ బాల్‌లో రాణించాలి

ప్రజాశక్తి-కర్నూల్ స్పోర్ట్స్

విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని కనబరుస్తూ రాష్ట్రస్థాయి షూటింగ్ బల్ పోటీలకు ఎంపిక కావాలని జిల్లా ఒలంపిక్ సంఘం ప్రతినిధి పి.విజయకుమార్ అన్నారు. శనివారం స్థానిక ఔట్ డోర్ స్టేడియంలో జిల్లా షూటింగ్ బాల్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఒలంపిక్ సంఘం ప్రతినిధి విజయకుమార్ స్కేటింగ్ సంఘం కార్యదర్శి పి.సునీల్ కుమార్, జిల్లా షూటింగ్ బాల్ అధ్యక్షులు హరిప్రసాద్. కార్యదర్శి ఈశ్వర్ నాయుడు మాట్లాడుతూ ఈ నెల 22 నుంచి 24 వరకు అనకాపల్లి జిల్లాలో జరగబోయే 41వ రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ చూపి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయుడు, నరేష్ కుమార్, జిల్లా త్రోబాల్ సంఘం కార్యదర్శి కిరణ్, వ్యాయామ ఉపాధ్యాయులు గంగాధర్, శేషు, రాజు ,నాగేశ్వరి, మధు వెంకటలక్ష్మి, మాధవి, నజీమా పాల్గొన్నారు.

పాఠశాలల్లో విజిలెన్స్ తనిఖీ

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్ : జిల్లాలోని పలు ప్రభుత్వ, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో, విజిలెన్స్ అధికారులు తనిఖీలను నిర్వహించారని విజిలెన్స్ ఎస్‌పి కె. తిరుమలేశ్వర్ రెడ్డి తెలిపారు. విజిలెన్స్ సిఐలు శ్రీధర్ కేశవరెడ్డి, ఎఒ షణ్ముఖ గణేష్, ఎమ్మార్వో వెంకటనారాయణ, ఎఇచంద్రశేఖర్, శ్రీనివాసులు ఎఫ్ఆర్ఒ ఖాన్, ఎస్ఐ హనుమంతు తనిఖీలను నిర్వహించారని తెలిపారు. ఈ తనిఖీల్లో ప్రధానంగా కర్నూలు మండలంలోని క్రిష్ణగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సి.బెళగల్ మండలం కొత్తకోట ఉన్నత పాఠశాల నంద్యాల జిల్లా మిడుతూరు మండలం కడుమూరు, గడివేముల మండలం గని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీల్లో జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా మెనూ సక్రమంగా అమలు చేస్తున్నారా లేదా? ప్రమాణాలతో అందిస్తున్నారా లేదా? సరైన పరిసరాల్లో ఆహారం వడ్డిస్తున్నారా అన్న అంశాలను పరిశీలించారన్నారు. ఇక్కడ స్టాక్ రిజిస్టర్లు, స్టాకు, వంటగదిలను పరిసరాలను పరిశీలించామన్నారు. అన్ని సక్రమంగా ఉన్నట్లు తెలిసిందన్నారు కాగా డిఇఒ డిప్యూటీ డిఇఒ మిడ్ డే మిల్స్ ఎడి అధికారులు తనిఖీ నిర్వహించడం లేదని గుర్తించామన్నారు.

ప్రతిభావంతులకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి -సి బెళగల్ : బెళగల్‌లోని లైబ్రరీలో లైబ్రేరియన్ వెంకటరమణ శనివారం ఎంపిడిఒ రాముడు, ఇఒఆర్‌డి సందీప్, సర్పంచి పాండురంగన్న చేతుల మీదుగా ప్రతిభావంతులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ నెల 14 నుండి గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బెళగల్ హైస్కూలు, గురుకుల, వినాయక డిగ్రీ కాలేజ్, ఇలా ఆయా పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన ,పఠనా శైలి, వ్యక్తిత్వ వికాసం పలు వాటిపై పరీక్షలు నిర్వహించారు. ఇందులో ప్రతిభా వంతులకు పలు రకాల బహుమతులు అందచేశారు.

మార్చి చివరిదాకా నీళ్లివ్వాలి

ఎపి రైతు సంఘం కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

హంద్రీనీవా సుజల స్రవంతి నుండి నీటి సరఫరాను జనవరి 2002 నుండి ఆపివేస్తామని అధికారుల ప్రకటన చాలా అన్యాయమని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ, జిల్లా అధ్యక్షుడు కె.వెంకటేశ్వర్లు శనివారం ఒక సంయుక్త ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. జనవరి మాసంలో నీటి సరఫరా ఆపివేసినట్లయితే ఖరీఫ్లో వేసిన మిర్చి లాంటి పంటలు పూర్తిగా దెబ్బతిని రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఫిబ్రవరి చివరి నాటికి మిర్చి పంటలు కోతలు కోస్తారు. అటువంటిది జనవరిలో ఆపివేయడం అంటే రైతుల నోట్లో మట్టి కొట్టడమేనన్నారు. రబీలో వేసిన వేరుశనగ పంటలు పూర్తిగా దెబ్బతిని దిగుబడి రాక కోట్లాది రూపాయలు నష్టపోయే పరిస్థితి ఉంటుందని, మార్చి చివరిదాకా హంద్రీనీవా నుండి నీటి సరఫరా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులో సమృద్ధిగా నీళ్లు ఉన్నప్పటికీ ఇతర రాష్ట్రాల వాళ్ళు తోడి వేస్తున్నారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, ఇతర రాష్ట్రాల వాళ్ళు మన నీటిని తీసుకుపోతుంటే మన ప్రభుత్వం నియంత్రించాల్సిన అవసరం ఉందా లేదా అని ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాల వాళ్ళు మన నీటిని తీసుకుపోకుండా నియంత్రించి మన రైతులకు మార్చి చివరి వరకు నీళ్లు ఇచ్చి రైతుల పంట పొలాలను కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో రైతు సంఘాలను అన్నింటిని , రైతులను ఐక్యం చేసి హంద్రీనీవా ఎస్ఇ కార్యాలయాన్ని దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. ఒకసారి కరెంట్ బిల్లు కట్టలేదని మరొకసారి మెయింటనెన్స్ చార్జీలు చెల్లించలేదని ఇప్పటికే రెండుసార్లు నీటి సరఫరా బంద్ చేసి రైతులను ఆందోళనకు గురి చేశారని, మరొకసారి నీటి సరఫరా బంద్ చేయకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇందిరాగాంధీకి చిత్రపపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పిస్తున్న సుధాకర్‌బాబు

ఇందిరా గాంధీకి ఘననివాళి

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో శనివారం మాజీ ప్రధానమంత్రి ఇంద్ర గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డిసిసి అధ్యక్షులు సుధాకర్‌బాబు ఆధ్వర్యంలో కర్నూలు రాజవిహార్ సెంటర్ లోని ఇందిరాగాంధీ కాంస్య విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు దామోదరం రాధాకృష్ణ, బి.బతుకన్న పోతుల శేఖర్ , సత్యరాజు ఖాజా హుస్సేన్ శివానంద్, ఎ.రాజేంద్రప్రసాద్, బివి సుబ్రమణ్యం, మద్దిలేటి, గిరి కేశవరెడ్డి, దేవదాసు, ఎస్ ప్రమీల, కె.వెంకటలక్ష్మి, మద్దమ్మ, ఎల్లమ్మ పాల్గొన్నారు.

సి.బెళగల్ : దేశంకోసం ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి ఇందిరా గాంధీ అని ఎంపిడిఒ రాముడు కొనియాడారు. మండల పరిషత్‌లో సిబ్బంది సమక్షంలో ఆమె జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఒక మహిళ ప్రధానమంత్రిగా ఎన్నికై మెరుగైన సేవలు అందించి ఘనతను చాటుకున్నారని ఇందిరాగాంధీ సేవలను కొనియాడారు.

పసుపు నీళ్లతో రహదారులను శుభ్రం చేసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి-పత్తికొండ

చంద్రబాబు పర్యటనతో పత్తికొండ అపవిత్రమైనదని ఎంపిపి నారాయణ దాసు, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు అన్నారు. శనివారం పత్తికొండ పట్టణంలో వైసిపి శ్రేణులు వినూత్న రీతిలో శుద్ధి కార్యక్రమం చేపట్టారు. గతంలో చంద్రబాబు హయాంలో కరువు కాటకాలతో అల్లాడిపోయే రైతులు నేడు జగనన్న పాలనలో సమృద్ధిగా వర్షాలతో వ్యవసాయం చేసుకుంటున్నారని వైసిపి నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో కరువుకు మారుపేరుగా ఉన్న చంద్రబాబు పత్తికొండకు వచ్చినందుకు పసుపు నీళ్లతో రహదారులను శుద్ధి చేశారు. స్థానిక మార్కెట్ యార్డ్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ప్రధాన రహదారి అంతా పసుపు నీళ్లు చల్లుతూ, బైక్ ర్యాలీ నిర్వహించారు.

పత్తికొండలో పసుపునీళ్లతో శుద్ది చేసి నిరసన తెలుపుతున్న వైసిపి నాయకులు

మార్కెట్ యార్డులో షెడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎంపి , ఎమ్మెల్యేలు , మేయర్

మార్కెట్ యార్డులో జంబో షెడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

కర్నూలు మార్కెట్ యార్డులో రూ. 6 కోట్ల వ్యయంతో నిర్మించే జంబో షెడ్డుకు పాణ్యం ఎమ్మెల్యే మార్కెట్ కమిటీ గౌరవాధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. అతిథులుగా కర్నూలు ఎంపి సంజీవ్ కుమార్, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, మేయర్ బివై.రామయ్య లు హాజరయ్యారు. మార్కెట్ చైర్మన్ ఎస్.ప్రభాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కె.భీమేశ్వర్‌రెడ్డి, మార్కెట్ కార్యదర్శి గోవిందు, డిఇ సుబ్బారెడ్డి, మార్కెట్ పాలకమండలి సభ్యులు కేశవరెడ్డి , వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటన విజయవతం : గౌరు వెంకట్‌రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

మాట్లాడుతున్న గౌరువెంకటరెడ్డి

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లా పర్యటనను విజయవంతం చేసిన కార్యకర్తలకు,నాయకులకు, ప్రజలకు ఆ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు శనివారం కర్నూలు నగరంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గౌరు వెంకటరెడ్డి మాట్లాడారు. రాయలసీమకు మూడు సంవత్సారాల కాలంలో జగన్ మోహన్ రెడ్డి ఏమి అభివృద్ధి కార్యక్రమాలు చేశారని ప్రశ్నించారు. రాజధానికి 3 వేల ఎకరాలు ఏం సరిపోతాయి 30 వేల ఎకరాలు కావాలని అసెంబ్లీ సాక్షిగా మాట్లాడిన ఆ మహా నాయకుడు ఈరోజు టిడిపి 3 రాజధానులు కట్టడానికి వ్యతిరేకిస్తున్నారన్నారు. అసలు రాజధానులు ఏర్పాటు చేయడానికి నిధులు లేక ఇలా ఏదో ఒక సాకుతో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో టిడిపి అధికారం లో ఉన్నప్పుడు రూ.50 వేల కోట్ల తో టిడ్కో ఇల్లు నిర్మించినప్పటికి కేవలం పది శాతం పనులు కూడా చేయలేక మూడేళ్ల నుంచి వదిలేశారన్నారు. కర్నూలు నగర శివారులోని టిడ్కో ఇళ్లను నిన్న నార చంద్రబాబు నాయుడు పరిశీలించడానికి వచ్చారని, అయన వాహనాలను వైసిపి నాయకులు ప్లకార్డులు పట్టుకొని అడ్డుకోవడం సిగ్గుచేటని తెలిపారు. రాబోయే రోజుల్లో టిడిపి అధికారంలోకి రావాలని చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకోవాలని చూస్తున్నారన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి చంద్ర బాబు పర్యటనను విజయవంతం చేశారన్నారు. బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి కెతురు మధు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గంగాధర్ గౌడ్, కల్లూరు మండల నాయకులు మాదేష్, అర్బన్ వార్డ్‌నాయకులు రవిప్రకాష్‌రెడ్డి, ధనుంజయ, వెంకటేష్ బాబు, పాల్గొన్నారు.

95శాతం హామీలు నెరవేర్చాం

- మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - కోసిగి రూరల్

వైసిపి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను దాదాపు 95 శాతం నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని చింతకుంట గ్రామ సచివాలయ పరిధిలో సర్పంచి ఎన్.పద్మ, మండల ఇన్‌ఛార్జీ మురళీ మోహన్ రెడ్డితో కలిసి 'గడప గడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ ఫలాలు అందరికీ అందుతున్నాయా అని అడిగి తెలుసుకుంటూ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల పనితీరును కూడా అడిగి తెలుసుకున్నారు. తహశీల్దార్ రుద్ర గౌడ్, ఎంపిడిఒ రాజేంద్రప్రసాద్, ఎంపిపి ఈరన్న, వైస్ ఎంపిపి మాన్వి లక్ష్మి, మండల కన్వీనర్ బెట్టన్న గౌడ్, సీనియర్ నాయకులు నాడిగేని నరసింహులు, మాణిక్య రాజు, జగదీష్ స్వామి, నాడిగేని నాగరాజు, కాంట్రాక్టర్ బసి రెడ్డి, గ్రామ నాయకులు ఎం.వెంకటేష్, నరసింహులు, కె.లక్ష్మయ్య పాల్గొన్నారు.

డిడిఒ అధికారాల పట్ల హర్షం

ఎంఇఒ శివరాములును సన్మానిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఆదోని

మున్సిపల్ ప్రధానోపాధ్యాయుల చిరకాల కోరిక డిడిఒ అధికారాలు ఇవ్వడం పట్ల ఎస్‌టియు, యుటిఎఫ్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ ఉన్నత పాఠశాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్, ఎస్‌టియు నాయకులు మాట్లాడారు. ఎమ్మెల్సీలు, యుటిఎఫ్, ఎస్‌టియు రాష్ట్ర నాయకులు చేసిన కృషి ఫలితంగా మున్సిపల్ ప్రధానోపాధ్యాయులు చిరకాల కోరిక డిడిఒ అధికారాలు ఇచ్చారని తెలిపారు. త్వరలోనే మిగిలిన సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్సీలు, రాష్ట్ర నాయకులు కృషి చేస్తారని చెప్పారు. అనంతరం ఎంఇఒ శివరాములు, ప్రధానోపాధ్యాయులు మల్లికార్జునను సన్మానించారు. ఎస్‌టియు, యుటిఎఫ్ నాయకులు నాగరాజు, లోక్య నాయక్, సునీల్, గిరిబాబు, రవి, వీరచంద్ర యాదవ్, మల్లికార్జున, రామయ్య, నూర్ బాషా పాల్గొన్నారు.

ఎంటిఎఫ్ ఆధ్వర్యంలో: మున్సిపల్ హైస్కూల్ మైదానంలో మున్సిపల్ ఉపాధ్యాయుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాణసంచా పేలుస్తూ కేక్ కట్ చేసి ఉపాధ్యాయులు సంబరాలు చేసుకున్నారు. ఉపాధ్యాయుల సమస్యలు ఈ విధానం వల్ల సత్వరమే పరిష్కారం అవుతాయని ఎంటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ తెలిపారు. హలీం సిద్ధిక్, బసవరాజు, చంద్రమౌళి, చంద్రశేఖర్, ఖలీల్, జానకి, చంద్రావతి, బద్రి, నారాయణ ఉన్నారు.

చిన్న, కుటీర పరిశ్రమల ద్వారా ఉపాధి

- స్వయంఉపాధిపై అవగాహన సదస్సులో పీడీ అమర్‌నాథ్ రెడ్డి

సదస్సులో మాట్లాడుతున్న పీడీ అమర్‌నాథ్ రెడ్డి

ప్రజాశక్తి - పెద్దకడుబూరు

చిన్న, కుటీర పరిశ్రమల ద్వారా యువత ఉపాధి అవకాశాలు పొందవచ్చని డ్వామా పీడీ అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ వెంకటరమణప్ప ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్వామా పీడీ అమర్‌నాథ్ రెడ్డి మాట్లాడారు. చిన్న, కుటీర పరిశ్రమల ద్వారా యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందవచ్చని తెలిపారు. కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలోని స్వయం ఉపాధి గురించి వివరించారు. అలాగే స్వయం ఉపాధి కింద రుణ సౌకర్యాలు, పెట్టుబడి లాభాలపై విశ్లేషణతో వివరించారు. వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

'నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి'

ప్రజాశక్తి - ఆస్పరి

నూతన విద్యా విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్నే అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎస్సీ హాస్టల్‌లో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు మల్లేష్, హనుమంతు పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ఇపి పేరుతో విద్యను వ్యాపారం చేస్తూ ప్రభుత్వ విద్యను కార్పొరేటీకరణ చేస్తున్నాయని విమర్శించారు. పేద, బడుగు, బలహీన వర్గాల వారికి విద్యను దూరం చేయాలని చూస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని కోరారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కుమార్, కార్యదర్శిగా రవి, గర్ల్స్ కమిటీ అధ్యక్షులు మౌనిక, కార్యదర్శిగా భవాని తోపాటు మరో 15 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

వెంటాడుతున్న 'లంపీ స్కిన్'

- గుడి కంబాలిలో మృత్యువాత పడుతున్న మూగజీవాలు

ప్రజాశక్తి - కౌతాళం

కౌతాళం మండలం గుడికంబాలి గ్రామాన్ని లంపీ స్కిన్ వ్యాధి వెంటాడుతోంది. మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయి. గత 10 రోజుల నుంచి లంపీ స్కిన్ వ్యాధి (ముద్ద చర్మ)తో మూడు ఆవులు, రెండు ఆవు దూడలు, సుమారు 40 మేకలు, 50 గొర్రెలు మృత్యువాత పడినట్లు గ్రామస్తులు వివరించారు.

గుడికంబాలి గ్రామానికి చెందిన నీలకంఠ, రాముడు, హంపయ్య, చిన్న బాబు, తలారి నరసప్పకు చెందిన మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. మరళి ఫక్కీరయ్యకు చెందిన 40 మేకలు, హుస్సేనికి చెందిన 50 గొర్రెలు మృత్యువాత పడడంతో గ్రామంలో పాడి రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో 20కి పైగానే మూగ జీవాలు ఈ వ్యాధితో కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ విషయంపై పశు వైద్య సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. అరకొరగా వ్యాక్సిన్లు వేసి గ్రామాల వైపు కన్నెత్తి చూడడం లేదని పాడి రైతులు వాపోతున్నారు.

పశువుకు లేపనం రాస్తున్న మహిళ

మృతి చెందిన పశువు

వైద్య సిబ్బంది రావడం లేదు

- నీలకంఠ, పాడి రైతు, గుడికంబాలి

లంపీ స్కిన్ వ్యాధితో ఆవు చనిపోయింది. మరో రెండు ఆవులు కూడా ఈ వ్యాధితో ల్లాడుతున్నాయి. ఈ విషయంపై హాల్వి సబ్ సెంటర్‌కు చెందిన పశు వైద్య సిబ్బందికి తెలిపినా గ్రామానికి రావడం లేదు.

పశువైద్య శిబిరం ఏర్పాటు చేయండి

- మాజీ సర్పంచి గోపాల్

గ్రామంలో అనేక పశువులు ఈ వ్యాధికి గురై మృత్యువాత పడుతున్నాయి. ఇప్పటివరకు ఐదు మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. ఇంకా అనేక పశువులు ఈ వ్యాధితో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. జిల్లా పశు వైద్య అధికారులు స్పందించి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలి.

సిబ్బంది కొరత వల్ల ఇబ్బందులు

- మండల పశువైద్యాధికారి జగదీష్

ఇప్పటివరకు గ్రామంలో రెండుసార్లు వ్యాక్సిన్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఇన్ని పశువులు మృతి చెందిన విషయం నా దృష్టికి రాలేదు. సిబ్బంది కొరత ఉండడం వల్ల కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. సోమవారం గ్రామాన్ని సందర్శించి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తాం.

పరిశుభ్రతపై నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న జడ్‌పి సిఇఒ నాసర రెడ్డి

నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయండి

- జడ్‌పి సిఇఒ నాసర రెడ్డి

ప్రజాశక్తి - నందవరం

జగనన్న కాలనీలో నిర్మాణంలో ఉన్న ప్రతి ఇంటినీ త్వరగా పూర్తి చేయాలని జిల్లా పరిషత్ సిఇఒ నాసర రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని నందవరం, ముగతి గ్రామాల్లో జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులు ముందుకు రాకపోతే థర్డ్ పార్టీ ద్వారా ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. సచివాలయ ఉద్యోగులు ప్రజలతో స్నేహపూరితంగా మాట్లాడి, సమస్యలను తెలుసుకుని, పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామంలో స్వచ్ఛత పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి సాంబయ్య, ఎంపిడిఒ రాణెమ్మ, తహశీల్దార్ రఘువీర్, హౌసింగ్ ఎడి ప్రసాద్, ముగతి సర్పంచి విరుపాక్షి రెడ్డి, నందవరం ఉప సర్పంచి శివారెడ్డి గౌడ్, పిఆర్ ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇలు జయన్న, వెంకట రాముడు, ఎపిఎం వీరన్న, ఎపిఒ మాలిక్ పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయించాలి

- మండల ప్రత్యేకాధికారి, పిఆర్ డిఇ శ్రీరాములు

ప్రజాశక్తి - చిప్పగిరి

రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని వారికి సొంతిల్లు నిర్మించుకోవాలనే ఉద్దేశంతో ఇంటి పట్టాలిచ్చి బిల్లులు మంజూరు చేస్తోందని, లబ్ధిదారులతో నిర్మాణాలు వేగవంతం చేయించేందుకు పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు కృషి చేయాలని మండల ప్రత్యేకాధికారి, పిఆర్ డిఇ శ్రీరాములు సూచించారు. శనివారం ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో మొత్తం 909 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు ఇచ్చామని తెలిపారు. ఇప్పటివరకు కేవలం 78 నిర్మాణాలు మాత్రమే పూర్తి చేశారని అసంతృప్తి వ్యక్తం చేశారు. సకాలంలో బిల్లులు మంజూరు చేస్తున్నామని, సిమెంట్, స్టీల్ కూడా అందజేస్తున్నా కొందరు లబ్ధిదారులు నిర్లక్ష్యం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. లబ్ధిదారులందరికీ సకాలంలో బిల్లులు వస్తున్నాయని, అవగాహన కల్పించే బాధ్యత అందరి ఉందని తెలిపారు. తహశీల్దార్ లక్ష్మీనారాయణ, సూపరింటెండెంట్ సుధాకర్ రాజు, పిఆర్ ఎఇ చోళ రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రామ్‌లీలా పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి శ్రీరాములు

జగనన్న ఇళ్లను త్వరగా పూర్తి చేయాలి

- ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ కుమార్

ప్రజాశక్తి - హోళగుంద

జగనన్న ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ కుమార్ లబ్ధిదారులకు సూచించారు. శనివారం మండలంలోని సులువాయి, మూనాను గుంది గ్రామంలో తహశీల్దార్ దీప, ఎంపిడిఒ దాసు నాయక్‌తో కలిసి జగనన్న లే అవుట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలని, ప్రభుత్వం నుంచి ఒక్కో ఇంటికి రూ.1.80 లక్షలను స్టీలు, సిమెంట్, నగదు రూపంలో అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. లబ్ధిదారులు అధికారులకు సహకరిస్తే రెండు నెలల్లో ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి సాధించవచ్చని పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణం చేతకాకపోతే థర్డ్ పార్టీ వారు ఇళ్ల నిర్మాణాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వారికి ఒప్పంద పత్రం రాసిస్తే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తారని చెప్పారు. వారం రోజుల్లో లబ్ధిదారులందరూ సమన్వయంతో ముందుకు రావాలన్నారు. హౌసింగ్ ఎఇ రవి వర్మ, పిఆర్ ఎఇ సోమప్ప, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ మనోహర్ పాల్గొన్నారు.

లబ్ధిదారులతో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి శ్రీనివాస్ కుమార్

మార్చి 31 వరకు రబీకి సాగునీరు

- ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి
- జిడిపి ఆయకట్టుకు నీటి విడుదల

ప్రజాశక్తి - గోనెగండ్ల

మార్చి 31 వరకు రబీకి సాగునీరందిస్తున్నట్లు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని గాజులదిన్నె ప్రాజెక్టు కింద ఆయకట్టుకు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, ప్రాజెక్టు ఇఇ శైలేశ్వర్, డిఇ విజయకుమార్, ఎల్ఎల్‌సి డిఇ లక్ష్మణ్ కుమార్‌తో కలిసి నీటిని విడుదల చేశారు. కుడి, ఎడమ కాలువల తూములకు జలపూజ నిర్వహించారు. అనంతరం తూములను తెరిచి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రస్తుతం రెండు కాలువలకు 30 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేశామని తెలిపారు. రైతుల డిమాండ్ మేరకు తర్వాత నీటి విడుదలను పెంచుతూ పోతామని చెప్పారు. ప్రాజెక్టు కింద నాలుగు మండలాల పరిధిలో కుడి కాలువ కింద 20,620, ఎడమ కాలువ కింద 3,752 ఎకరాల చొప్పున మొత్తం 24,372 ఎకరాలు ఆయకట్టు భూమి ఉందని తెలిపారు. ఈ రబీ సీజన్‌లో సుమారు 15 వేల ఎకరాల ఆయకట్టు భూమికి నీరందించాలని నిర్ణయించినట్లు అధికారులు చెప్పారు. తహశీల్దార్ వేణుగోపాల్, ప్రాజెక్టు డ్యాం జెఇ చిన్న అలీ, పరమేష్, నారాయణ, సిబ్బంది ఉగ్ర నరసింహ, ఎంపిపి నసురుద్దీన్, గాజులదిన్నె సర్పంచి వెంకటేశ్వర రెడ్డి, వైసిపి నాయకులు నాగేష్ నాయుడు, మన్సూర్, టి.బందేనవాజ్, కాశీరెడ్డి, దొరబాబు, కైరవాడి బందే, మోహన్ రెడ్డి, పిల్లిగుండ్ల నాగన్న, గోవిందు, జయరాముడు, ఐరన్‌బండ మునీశ్వర రెడ్డి, ఎన్నేకండ్ల వీరారెడ్డి, పుట్టపాశం గంగాధర నాయుడు పాల్గొన్నారు.

నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే ఎర్రకోట

మాట్లాడుతున్న ఎంపిపి జూటూరు హేమలత

సహనం కోల్పోయి మాట్లాడుతున్న బాబు : ఎంపిపి

ప్రజాశక్తి - చిప్పగిరి

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రోజురోజుకూ దిగజారి, సహనం కోల్పోయి మాట్లాడుతుండడం ప్రజలకు అర్థమవుతుందని ఎంపిపి జూటూరు హేమలత తెలిపారు. శనివారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హైకోర్టు కర్నూలుకు రావడం ఇష్టం లేక, న్యాయవాదులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడానికి వస్తే వారిపై పరుష పదాజాలం వాడడం బాబుకు తగదని తెలిపారు. మూడుసార్లు ముఖ్యమంత్రిగా పని చేశారని, రాయలసీమ జిల్లాలకు ఎప్పుడైనా మేలు చేశారా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు చూసి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తుంటే దుర్బుద్ధితో ఎలా మాట్లాడాలో కూడా బాబుకు అర్థం కావడం లేదన్నారు. వైసిపి యువ నాయకులు జూటూరు మారయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి - ఆదోని

ఇండియన్ మెడికల్ అసోసియేషన్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ బాలికల హైస్కూల్ ఆవరణలో దాదాపు 80 మంది స్కూలు విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ స్టేట్ కమిటీ సభ్యులు డాక్టర్ కృష్ణమూర్తి, ఆదోని ప్రెసిడెంట్ డాక్టర్ ఉషా రావు, సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ గోపీనాథ్ మాట్లాడారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులు, యువత చిన్న పిల్లలు టివి, సెల్ ఫోన్ ఎక్కువగా చూడడం వల్ల కంటి జబ్బులు అధికంగా వస్తున్నాయని తెలిపారు. పదేపదే సెల్ ఫోన్ చూడడం వల్ల కళ్ళ మండి నీరు గారే అవకాశం ఉందన్నారు. అవసరం మేరకే ఉపయోగించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆరు నెలలకోసారి కంటి పరీక్షలు నిర్వహించుకుని, వైద్యుల సలహా మేరకు కంటి అద్దాలు వాడడం మంచిదని చెప్పారు. సమతుల్య ఆహారం తీసుకోవాలన్నారు. జోన్ ఛైర్మన్ ప్రసాద్ రావు, సెక్రటరీ కిరణ్ కుమార్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ధర్మారెడ్డి, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ గోవిందరావు, ఓం ప్రకాష్ పాల్గొన్నారు.

మట్టి ఖర్చులకు ఆర్థికసాయం

ఎమ్మిగనూరు : పట్టణంలోని సోమప్ప నగర్ 29వ వార్డులో నివాసముంటున్న వాల్మీకి వీరేష్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు 29వ వార్డు మాజీ కౌన్సిలర్ మధుబాబు వీరేష్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు అందజేశారు. వార్డు సభ్యులు మహ్మద్ రఫీ, జెట్టప్ప, దేవి శంకర్, వాల్మీకి శివకుమార్, బంగారి, జాకీర్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న మాజీ కౌన్సిల్ మధుబాబు

విద్యార్థి నేతలపై దాడి హేయం

- వైసిపి సీనియర్ నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి
- విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

విద్యార్థి సంఘాల నేతలపై టిడిపి గూండాల దాడి హేయమని వైసిపి సీనియర్ నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. శనివారం పట్టణంలో రాయలసీమ విద్యార్థి, యువజన సంఘాల జెఎసి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో విద్యాసంస్థల బంద్‌కు మద్దతుగా, కర్నూలులో న్యాయ రాజధాని ఏర్పాటు చేయాలని, విద్యార్థుల నేతలపై టిడిపి గూండాల దాడిని నిరసించారు. సంఘీభావంగా వైసిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు అనుకుంటే జిల్లాలో చంద్రబాబు నాయుడు పర్యటన చేసేవారు కాదన్నారు. రాయలసీమ విద్యార్థి, యువజన సంఘాల సభ్యులు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ డి.నజీర్ అహ్మద్, మైనార్టీ నాయకులు రియాజ్ అహ్మద్, పట్టణ ప్రధాన కార్యదర్శి యుకె.వీరేంద్ర, అధికార ప్రతినిధి కె.సునీల్ కుమార్, టౌన్ బ్యాంక్ ఛైర్మన్ యుకె.రాజశేఖర్, కో ఆపరేటివ్ స్టోర్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్ పాల్గొన్నారు.

పౌర సరఫరాల స్టాక్ పాయింట్ తనిఖీ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పట్టణంలోని ఎపి పౌర సరఫరాల స్టాక్ పాయింట్‌ను సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ పాయింట్‌లోని రిజిస్టర్లను తీసుకొని సరుకు నిల్వలను పరిశీలించారు. తూకాలను తనిఖీ చేశారు. ఎక్కడెక్కడికి సరుకు పంపుతున్నారని ఆరా తీశారు. పంపే సరుకులో తూకాలు సక్రమంగా ఉండాలని తెలిపారు. అవకతవకలపై ఫిర్యాదులొస్తే వేటు తప్పదని హెచ్చరించారు. తహశీల్దార్ వెంకటలక్ష్మి, పౌర సరఫరాల ఉప తహశీల్దార్ వలీబాషా ఉన్నారు.

కుందనగుర్తిలో గ్రామ సభ

చిప్పగిరి : మండలంలోని కుందనగుర్తి గ్రామంలో శనివారం సర్పంచి కొండ పురుషోత్తం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి నరేంద్ర గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సమగ్ర హౌసింగ్ సర్వేకు ప్రజలంతా సహకరించాలని కోరారు. గ్రామ సమస్యలపై ప్రజలతో చర్చించారు. సమస్యలు ఏవైనా ఉంటే వాలంటీర్ల ద్వారా తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సిబ్బంది

ఇందిరాగాంధీ, ఝాన్సీని ఆదర్శంగా తీసుకోవాలి

- ప్రతిభ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ దూద్ బాష

ప్రజాశక్తి - కౌతాళం

ఇందిరాగాంధీ, ఝాన్సీ లక్ష్మీబాయిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ప్రతిభ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ దూద్ బాష తెలిపారు. శనివారం స్థానిక ప్రతిభ స్కూల్‌లో ఇందిరా గాంధీ, ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బ్రిటీష్ వారిపై తిరుగుబాటు చేసిన వీరవనిత ఝాన్సీ లక్ష్మీబాయి, దేశానికి ప్రధానిగా ఇందిరా గాంధీ చేసిన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి, విద్యతోపాటు సమాజ సేవకు కట్టుబడి ఉండాలన్నారు. కార్యదర్శి మైనుద్దీన్, ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరి, ఉపాధ్యాయులు ఈరన్న, భీమేష్, విరుపాక్షి పాల్గొన్నారు.

తేరు బజార్‌ను శుభ్రం చేస్తున్న నాయకులు

బాబువన్నీ అబద్ధాలే : వైసిపి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

జిల్లా పర్యటనలో చంద్రబాబు నాయుడు మాట్లాడినవన్నీ అబద్ధాలే అని వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. బాబు మీటింగ్ నిర్వహించిన తేరుబజార్‌ను శనివారం చీపుర్లతో ఊడుస్తూ, చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నీటితో శుభ్రం చేశారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ డి.నజీర్ అహ్మద్, మైనార్టీ నాయకులు రియాజ్ అహ్మద్, పట్టణ ప్రధాన కార్యదర్శి యుకె.వీరేంద్ర, అధికార ప్రతినిధి కె.సునీల్ కుమార్, టౌన్ బ్యాంక్ ఛైర్మన్ యుకె.రాజశేఖర్, కో ఆపరేటివ్ స్టోర్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలతో మోసపోయిన

రైతులను ఆదుకోవాలి

- ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు

ప్రజాశక్తి - మంత్రాలయం

నకిలీ విత్తనాల వల్ల మోసపోయిన ప్రతి రైతుకూ ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు డిమాండ్ చేశారు. శనివారం స్థానికంగా రైతులు గోవిందు, భీమయ్యలు సాగు చేసిన పత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నకిలీ విత్తనాలు పంపిణీ చేసి రైతులకు నష్టం కలిగించిన కంపెనీలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కేవలం మంత్రాలయంలోనే దాదాపు 200 ఎకరాలకు పైగా నకిలీ పత్తి విత్తనాలు సాగు చేసి రైతులు నష్టపోయారని తెలిపారు. ఎకరాకు కనీసం ఒక క్వింటా కూడా దిగుబడి రాలేదని చెప్పారు. ఎకరాకు రూ.40 వేల వరకు పెట్టుబడి పెట్టి రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. ఇంత నష్టం జరిగినా వ్యవసాయ అధికారులు పరిశీలించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. పంచముఖి, నూజివీడు, కృష్ణ కంపెనీకి చెందిన నకిలీ విత్తనాల వల్ల రైతులకు నష్టం జరిగిందని, వెంటనే ఆ కంపెనీలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నెల 21న తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతులతో ఆందోళన చేస్తున్నామని, రైతులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కెవిపిఎస్ నాయకులు జయరాజు, వ్యకాస నాయకులు ప్రాణేష్ పాల్గొన్నారు.

పంటలను పరిశీలిస్తున్న రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు

కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కృష్ణమ్మ

నివాళులర్పిస్తున్న భూపాల్ చౌదరి

మదిరె మారెప్ప మృతి

- పలువురి నివాళి

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్, మాజీ ఎంపిటిసి, టిడిపి సీనియర్ నాయకులు మదిరె మారెప్ప శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. శనివారం ఆయన మృతదేహానికి టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ, నాయకులు ఉమా పతి నాయుడు, భాస్కర్ రెడ్డి, భూపాల్ చౌదరి, కసాపురం రామస్వామి, పెద్దారెడ్డి, తిమ్మప్ప నివాళులర్పించారు. వారి కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని తెలిపారు. మారెప్ప ఒక మంచి నాయకుడని, ఆయన మృతి టిడిపికి తీరని లోటని చెప్పారు. చంద్రబాబు పర్యటనలో కేరింతలు వేస్తూ అందరినీ ఉత్సాహపరిచి మరుసటి రోజే మృతి చెందడం దురదృష్టకరమన్నారు. మారెప్ప అంత్రక్రియలు టిడిపి జెండా కప్పి నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు ఆదేశాలు ఇచ్చారని నాయకులు తెలిపారు. మారెప్ప మృతదేహంపై టిడిపి జెండా కప్పి నివాళులర్పించామని చెప్పారు. ఆయన కుమారుడు వీరేష్‌ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు శ్రీరాములు, వి.ఎం.గోపాల్, మురళీ, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, సీనియర్ నాయకులు బలాదూర్ బజారప్ప, బైచిగేరి ఓంకార్, బీఎస్పీ శాంతరాజు, వైసిపి ఎస్ఎస్ఎల్ నాయకులు గోవిందరాజులు, ఎంఆర్‌పిఎస్ పట్టణ మాజీ అధ్యక్షులు జగన్, సీనియర్ నాయకులు లక్ష్మణరావు, టిడిపి నాయకులు చాగి మల్లికార్జున్‌రెడ్డి, ఇస్వీ షేక్షావలీ, దొడ్డనకేరి శివప్ప, అయ్యన్న ఉన్నారు.

పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలి

- జడ్‌పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మూర్తి

ప్రజాశక్తి - పెద్దకడబూరు

ప్రతి విద్యార్థీ పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలని జడ్‌పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మూర్తి సూచించారు. శనివారం గ్రంథాలయ అధికారి ఆశాజ్యోతి ఆధ్వర్యంలో జడ్‌పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మూర్తి అధ్యక్షతన 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దిశా చట్టం, మహిళ సాధికారత గురించి వివరించారు. అనంతరం గ్రంథాలయ అధికారి ఆశాజ్యోతి మాట్లాడారు. సమాజంలో మహిళ పాత్ర చాలా గొప్పదని, వారు వివిధ రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. అనంతరం వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **మంత్రాలయం** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో లైబ్రేరియన్ వసంత లక్ష్మి ఆధ్వర్యంలో మొదటి, రెండు, మూడో స్థానాల్లో నిలిచిన 21 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు హంపయ్య, ఉపాధ్యాయులు రోహిణి కుమారి, సరస్వతి, ఉమామహేశ్వరి, శ్రీనివాసులు శెట్టి, రామన్న, బసవరాజు పాల్గొన్నారు. **ఆస్పరి** గ్రంథాలయ అధికారి విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో ఝాన్సీ రాణి లక్ష్మీబాయి, ఇందిరా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కెడిసిసి డైరెక్టర్ రాఘవేంద్ర, జడ్‌పిటిసి దొరబాబు, ఎంపిపి స్కూల్ ప్రధానోపాధ్యాయులు జ్యోతి మూర్తి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నరేంద్ర, రామాంజనేయులు, నోబుల్ స్కూలు ఉపాధ్యాయులు రామకృష్ణ, వార్డు సభ్యులు ఆలీబాష పాల్గొన్నారు.

పెద్దకడబూరులో బహుమతులు అందజేస్తున్న రామ్మూర్తి

మంత్రాలయంలో...

ఆస్పరిలో పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

మేనేజ్‌మెంట్ కళాశాలల హాస్టళ్లకు

స్థలం కేటాయించాలి : ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-ఆలూరు


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆలూరులోని బీసీ మేనేజ్‌మెంట్ కళాశాలల బాలికల హాస్టళ్లకు స్థలం కేటాయించి భవనం నిర్మించాలని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా, ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు గిరి మూర్తి కోరారు. శనివారం ఆలూరుకు వచ్చిన కలెక్టర్ కోటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పట్టణంలోని అరికెర రోడ్డులో ఉన్న బీసీ మేనేజ్‌మెంట్ కళాశాలల బాలికల హాస్టల్‌లో ఇంటర్మీడియట్, డిగ్రీ, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థినులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న హాస్టల్ అద్దె భవనంలో కొనసాగుతోందని చెప్పారు. ఈ హాస్టల్ పక్కనే పాఠశాలల విద్యార్థుల సమీకృత బాలుర వసతి గృహం (సాంఘిక సంక్షేమ హాస్టల్) స్థలంలో గతంలో నిర్మించిన పాత హాస్టల్ భవనం కూలిపోయి స్థలం నిరుపయోగంగా ఉందని, ఆ స్థలాన్ని బాలికల ఉన్నత విద్య అభివృద్ధి ప్రోత్సాహం కోసం బీసీ మేనేజ్‌మెంట్ కళాశాలల బాలికల హాస్టల్‌కు కేటాయించాలని కోరారు. కలెక్టర్ కోటేశ్వరరావు స్పందిస్తూ... ఆ స్థలాన్ని బాలికల హాస్టల్ కోసం కేటాయించేటట్లు చూస్తామని, స్థలానికి సంబంధించిన వివరాలు అందజేయాలని ఇన్‌ఛార్జీ తహశీల్దారు మల్లికార్జునను ఆదేశించారు. డివైఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి షఫీ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

చిరు వ్యాపారుల జీవనోపాధిపై దెబ్బ

- ఫుట్‌పాత్‌లపై బంకులు, టీ కొట్లు తొలగింపు
- బలవంతంగా జెసిబిలతో కూల్చివేత
- రైతు నగరం రోడ్డులో కొట్టుని తగలబెట్టి బాధితుడు నిరసన

చెరకురసం కొట్టును తగలబెట్టిన నిరసన తెలిపిన బాధితుడు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలో రోడ్ల వెడల్పు, ఫుట్ పాత్‌లపై ఆక్రమణల పేరుతో చిరు వ్యాపారులు బంకులను, టీ కొట్లను తొలగిస్తుండడంతో చిరు వ్యాపారుల జీవనోపాధికి దెబ్బ పడినట్లు అయింది. బంకులను, టీ కొట్లను తాము తీసేసుకుంటామని చిరు వ్యాపారులు చెప్పినా అధికారులు, సిబ్బంది వినకుండా జెసిబితో తొలగించడం పట్ల ప్రజల్లో నిరసన వ్యక్తమౌతుంది. రైతు నగరం రోడ్డులో చెరుకు రసం కొట్టును తానే తీసేసుకుంటామని చిరు వ్యాపారి చెప్పినా వినకుండా అధికారులు జెసిబితో కూల్చివేశారు. దీంతో బాధితుడు కొట్టు కూల్చివేతను తట్టుకోలేక తనే కొట్టుకు నిప్పు పెట్టి నిరసన వ్యక్తం చేశారు.

వివరాలు... నంద్యాల పట్టణంలో వర్షాకాలంలో రోడ్లపై నీరు చేరి ప్రజలకు ఇబ్బంది ఏర్పడుతుందని మున్సిపల్ అధికారులు ఆక్రమణల తొలగింపునకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా రోడ్ల వెడల్పు కార్యక్రమంతో పాటు పుట్ పాత్‌లపైన ఉన్న పలు బంకులను, టీ కొట్లు వంటి వాటిని తొలగించేందుకు పనులు ప్రారంభించారు. నంద్యాల పట్టణంలోని దాదాపు 11 పలు ప్రాంతాలలో పుట్‌పాత్‌లు, డ్రైనేజీలపైన ఉన్న బంకులను అధికారులు తొలగించారు. మున్సిపల్ అధికారులు 11 బృందాలుగా ఏర్పడి బొమ్మల సత్రం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు, మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న మినార్ సర్కిల్ నుండి పద్మావతి నగర్ ఆర్చి, సంజీవ్ నగర్ నుండి శ్రీనివాస్ సెంటర్, ఆత్మకూరు బస్టాండ్‌లో చెరువు కట్ట, శ్రీనివాస్ సెంటర్ నుండి ప్రభుత్వ ఆసుపత్రి, టెక్కలి నుండి ఎస్‌బిఐ కాలనీ చెరువు కట్ట వరకు రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీలపై ఉన్న ఆక్రమణలను తొలగించారు. అక్కడక్కడ ప్రజల నుండి, షాపుల యజమానుల నుండి అభ్యంతరాలు, నిరసనలు వ్యక్తమయ్యాయి. వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఎదురుగా ఉన్న షాప్‌ల వద్ద పైన ఉన్న రేకులను తొలగించడంపై ఇంటి యజమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నేషనల్ సీడ్స్ వద్ద రైతు నగరం రోడ్డుకి ఇరువైపులా ఉన్న చెరుకు రసం అంగళ్లు, టీ కొట్లు, టూ వీలర్ మెకానిక్ షెడ్లను జెసిబిలతో తొలగించారు. రవి అనే చెరకు రసం కొట్టు బాధితుడు తనకు సమయం ఇవ్వాలని, తానే తొలగించుకుంటానని అధికారులకు విన్నవించాడు. అయినా బలవంతంగా పడగొట్టడంతో అధికారుల చర్యను నిరసిస్తూ బాధితుడు తన కొట్టుకు తనే నిప్పు పెట్టి కాల్చివేశాడు. ఎస్‌బిఐ కాలనీలో కొంతమంది ప్రజలు జెసిబిలను అడ్డుకొని మున్సిపల్ సిబ్బందితో వాగ్వివాదానికి దిగారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకొని పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకున్నారు. మున్సిపల్ అధికారుల చర్యల వలన చిరు వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా, ప్రత్యామ్నాయం చూపకుండా తొలగించడం అన్యాయమని చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అలసత్వం వహిస్తే చర్యలు

- జగనన్న లే అవుట్లలో వసతులు కల్పించండి
- గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయండి
- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జగనన్న లే అవుట్లలో ఇళ్ల నిర్మాణాల్లో అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ మనీజర్ జిలానీ సామూన్ హెచ్చరించారు. జగనన్న లే అవుట్లలో ఇళ్ల నిర్మాణాలకు ఇబ్బంది లేకుండా రోడ్లు, నీటి సరఫరా, విద్యుద్దీకరణ తదితర అన్ని మౌలిక వసతుల కల్పనలో లోటుపాట్లు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గృహ నిర్మాణాల పురోగతిపై మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల ఎంపిడిఒలు, హౌసింగ్ డిఇలు, ఎఇలు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న లేఔట్లలో గృహ నిర్మాణాలకు నీటి కొరత, విద్యుత్, రహదారి సౌకర్యం లేకుండా ఉన్న కాలనీలకు ప్రాధాన్యత క్రమంలో ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆత్మకూరు, శిరివెళ్ల, కోవెలకుంట్ల మండలాల్లో నిర్మాణాల పురోగతి అధ్వాన రీతిలో ఉందని, సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారని కలెక్టర్ ప్రశ్నించారు. స్టేజ్ కన్వర్షన్‌కు సంబంధించి వారపు లక్ష్యాలను కేటాయించినా 50 శాతం కన్నా తక్కువ సాధించడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. నిర్మాణాల ప్రగతి అంశాన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదని. ఇదే కొనసాగితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి వారం వచ్చే వారానికి ప్రగతి తీసుకొస్తామని చెప్తున్నారే తప్ప ఆ రీతిలో పనులు చేయడం లేదన్నారు. తక్కువ ప్రగతి ఉన్న మండలాలతో వచ్చే మంగళవారం ఫిజికల్ మీటింగ్ నిర్వహిస్తామని, అప్‌డేట్ ఇన్ఫర్మేషన్‌తో హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లోని లే అవుట్‌లలో జరుగుతున్న గృహ నిర్మాణాలపై మున్సిపల్ కమిషనర్లు పూర్తిస్థాయి శ్రద్ధ పెట్టి పూర్తి చేయించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. జగనన్న లేఅవుట్లలో నీరు, ఇసుక, సిమెంటు, స్టీల్ కొరత లేకుండా అన్ని రకాల సదుపాయాలు సమకూర్చేందుకు హౌసింగ్ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాల ప్రగతి అంశాన్ని సీరియస్‌గా తీసుకొని పనులు ముమ్మరం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన పథకం కింద మంజూరై వెరిఫై చేసిన 3,500 గృహాలకు ఎఫ్‌టిఒ జనరేట్ చేసి జియో ట్యాగింగ్ చేయడంతో పాటు నిర్మాణాలను ప్రారంభించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో గృహ నిర్మాణ శాఖ పిడి శేషు బాబు, హౌసింగ్ ఇఇ మాధవరావు, డిఆర్‌డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

సాగు పద్ధతులపై అవగాహన కల్పించాలి

- జిల్లా వ్యవసాయ అధికారి టి.మోహన్ రావు

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి టి.మోహన్ రావు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మేలైన సాగు పద్ధతులు, సేంద్రీయ ధృవీకరణ, ప్రకృతి వ్యవసాయంపై రైతుల్లో విస్తతంగా అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ అధికారి టి. మోహన్ రావు పేర్కొన్నారు. శనివారం మేలైన సాగు పద్ధతులు, సేంద్రీయ ధృవీకరణపై నంద్యాల సబ్ డివిజన్ పరిధిలోని ఆరు మండలాలోని ఆర్‌బికె సిబ్బంది విఎఎ, విహెచ్‌ఎ, విఎస్ఎలకు సామర్థ్య పెంపుపై శిక్షణ కార్యక్రమాన్ని వైఎస్ఆర్ సెంటినరీ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు డి.రాజశేఖర్ అధ్యక్షత వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి టి.మోహన్ రావు, జిల్లా శిక్షణ కో ఆర్డినేటర్ జయదేవ్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. సిబ్బందికి మేలైన సాగు పద్ధతులపై వరి, మొక్క జొన్న, పప్పు దినుసులు, ప్రతి ఉద్యాన పంటపై శిక్షణ ఇచ్చారు. సేంద్రీయ వ్యవసాయం, రసాయనిక ఎరువులు, పురుగు మందుల అవశేషాలు లేకుండా నాణ్యమైన దిగుబడికి ఏ విధంగా సాగు చేయాలో పలు సూచనలు ఇచ్చారు. పండించిన పంటలు ఏపి సీడ్ సర్టిఫికేషన్ అథారిటీ ద్వారా ధృవీకరించే ప్రయత్నం చేస్తారన్నారు. ఈ ధృవీకరణ ఏ విధంగా చేయించాలనే అంశంపై విత్తన ధృవీకరణ అధికారులు అవగాహన కల్పించారు.అలాగే పంటలు నిలువ చేసుకునే విధానం, నిలువలో పాటించాల్సిన పద్ధతుల గురించి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త మంజునాథ వివరించారు. వరిలో మేలైన సాగు పద్ధతులపై మహానంది వ్యవసాయ ఆధికారి నాగేశ్వర రెడ్డి, పప్పు దినుసుల పంటల గురంచి బనగానపల్లి వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి, మొక్కజొన్న, పత్తి పంటపై గడివేముల వ్యవసాయ అధికారి హేమ సుందర్ రెడ్డి, తోట బడి కార్యక్రమం గురించి ఉద్యాన ఆధికారి శ్రీధర్, ఆర్గానిక్ సర్టిఫికేషన్ విధానాలపై విత్తన ధృవీకరణ అధికారులు చక్రధర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డిలు వివరించారు. కార్యక్రమంలో 104 మంది రైతు భరోసా కేంద్రాల సిబ్బందిచ ఆరు మండలాల వ్యవసాయ ఆధికారులు, నంద్యాల మండల వ్యవసాయ ఆధికారిణి స్వప్నిక, పాణ్యం అధికారి జయప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'క్లాప్' కష్టాలు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

క్లాప్ ఆటో డ్రైవర్లకు కష్టాలు తప్పడం లేదు. కనీస వేతనం అమలు చేయలేకపోవడంతో పాటు పెండింగ్ వేతనాలను కూడా చెల్లించడం లేదు. కనీస వేతనం అమలు చేయడంతో పాటు పెండింగ్ వేతనాలు విడుదల చేసే వరకు ఆటోలను తీసే ప్రసక్తే లేదని క్లాప్ ఆటో డ్రైవర్లు ఆందోళన బాట పట్టారు. మున్సిపల్ కార్యాలయం ముందు ఆటోలను నిలిపి మున్సిపల్ కార్యాలయం ముందు రాస్తారోకో నిర్వహించారు. వేతనాలు చెల్లించాలని కోరితే ఆటోలను తీసుకు వెళ్తామని ఉద్యోగాల నుండి తొలగిస్తామని రెడ్డి ఏజెన్సీకి చెందిన జనరల్ మేనేజర్ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జనరల్ మేనేజర్ చర్యలు దుర్మార్గంగా ఉన్నాయన్నారు. నంద్యాల పట్టణాన్ని క్లీన్ గా ఉంచాలనే చిత్తశుద్ధి ఉంటే క్లీన్ గా ఉంచడం కోసం కృషి చేస్తున్న డ్రైవర్ల వేతనాలు ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలని ప్రశ్నించారు.

సీమ అభివృద్ధికి తీర్మానాలు : అత్యంత వెనుకబడి రాయలసీమ సమగ్రాభివృద్ధికై ఐక్య ఉద్యమాలు చేపట్టాలని సిపిఎం రాయలసీమ సదస్సులో తీర్మానించారు. 'రాయలసీమ సమగ్రాభివృద్ధి-ఆటంకాలు' అన్న అంశంపై సిపిఎం ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాలోని గుంతకల్లు పట్టణంలో రెండు రోజుల పాటు సదస్సు జరిగింది. రెండు రోజుల పాటు సాగిన సదస్సుల్లో రాయలసీమ వెనుకబాటుతనం, సమగ్రాభివద్ధికి సం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పది అంశాలపై తీర్మానాలు చేశారు.

మరో షాక్ : కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులకు 'స్మార్ట్' షాక్ ఇచ్చేందుకు సమాయాత్తమవుతోంది. ఆర్డిస్ఎస్ పథకం కింద డిస్కంల పరిధిలో 2025 నాటికి దశలవారీగా ప్రీపెయిడ్ మీటర్లు ఏర్పాటు దిశగా అడుగులు వేసేందుకు సిద్ధపడుతోన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రీ పెయిడ్ విధానం త్వరలో అమలులోకి రానుంది. కరెంటుకు ముందుగా రీఛార్జి చేసుకోవాల్సి ఉంటుంది. అప్పుడే కరెంట్ సరఫరా అవుతుంది. లేకుంటే కరెంట్ కట్ కానుంది. ఇందుకోసం ఇక ప్రతీ వినియోగదారుడు తప్పనిసరిగా ప్రీ పెయిడ్ మీటర్లు పెట్టుకోవాల్సి ఉంటుంది. రీఛార్జ్ లాంటేనే ఇంటికి కరెంట్ సరఫరా నిలిచిపోనుంది.

పడిన టమోటా : టమోటా ధర పతనం అవుతూనే ఉంది. టమోటా ధర పతనం కావడంతో రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. టమోటా మార్కెట్లోని టమోటా కిలో రూపాయి కంటే తక్కువ పలకడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మార్కెట్లోని వ్యాపారస్తులు సిండికేట్ అయి రైతులను మోసం చేస్తున్నారని రైతులు బోరున విలపిస్తున్నారు. జత గంప (30) కిలోలు రూ.20 పలకడంతో కష్టించి సాగు చేసిన రైతులకు రవాణా ఖర్చులు కూడా రావడం లేదు.

నయనాలప్ప క్షేత్రానికి ప్రత్యేక బస్సులు

కోయిలకుంట్ల : కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా ఈ 20వ తేదీ కోయిలకుంట్ల డిపో నుంచి నయనాలప్ప క్షేత్రానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ డిఎం తిరుపతయ్య తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కోవెలకుంట్ల బస్ స్టేషన్ నుండి ఉదయం 6 గంటల నుండి ప్రతి 30 నిమిషాలకు ఒక బస్సు, అలాగే జమ్మలమడుగు బస్సు స్టేషన్ నుండి ఉదయం 7 గంటల నుండి ప్రతి గంటకు ఒక బస్సు సౌకర్యం కల్పించామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైఎస్ఆర్ బీమా పరిహారం అందజేత

కొలిమిగుండ్ల : వైయస్సార్ భీమా పథకం తక్షణ సహాయం కింద రూ.10 వేలు లక్ష్మీదేవికి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి శనివారం అందజేశారు. మండలంలోని పెట్నికోట గ్రామంలో ఈ నెల 3న కొప్పుల కంబయ్య ప్రమాదవశాత్తు మరణించడంతో నామిని ఆయన భార్య లక్ష్మిదేవికి బీమా సహాయం అందజేశారు. ఎంపిడిఒ సుబ్బరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రహ్మణ్య, పంచాయయతీ సెక్రటరీ ఖాశీం, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్ చిట్టెమ్మ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులను పరిశీలించిన ఎంపిడిఒ

రుద్రవరం : మండలంలోని ఎర్రగుడిదిన్నె గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను ఎంపిడిఒ మధుసూదన రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో విడత నాడు-నేడు పనుల కింద పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం, ప్రహరీ గోడ నిర్మాణం, కిచెన్ షెడ్ చేపడుతున్నట్లు చెప్పారు. అలాగే జగనన్న కాలనీలలో లేఅవుట్లు, హౌస్ హెూల్డ్ సర్వేను పరిశీలించినట్లు తెలిపారు. ఆయన వెంట ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రమోద్, కార్యదర్శి జయరాముడు ఉన్నారు.

చెన్నకేశవ స్వామి ఆలయంలో సహస్ర దీపాలంకరణ

అవుకు : అవుకు పట్టణంలోని శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో శనివారం సహస్ర దీపాలంకరణ, జ్వాలాతోరణం కార్య క్రమాలను మేడం సతీష్ కుమార్, మేడం రవిశంకర్ ఆధ్వర్యంలో నిర్వ హించారు. పట్టణ మాజీ ఉప సర్పంచి దుగ్గిడి రవీంద్రనాథ్ రెడ్డి దంపతులు, వైసిపి నాయకులు పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కౌన్సిలర్ మానిపాటి మురళి దీక్ష విరమణ

నంద్యాల కలెక్టరేట్ : ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రతిపాదనకు వ్యతిరేకంగా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన నంద్యాల 20వ వార్డు కౌన్సిలర్, జిల్లా గిరిజన సంఘం అధ్యక్షుడు మానిపాటి మురళి శనివారం దీక్ష విరమింపచేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గిరిజన సంఘం నాయకులు తన ఆరోగ్యం గురించి దీక్ష విరమించాలని కోరడంతోనే తాను దీక్ష విరమించినట్లు తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి రాజన్న దొర, ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభ రవిబాబు, ఎస్టీ ఎమ్మెల్యేలు ఈ విషయమై స్పందించాలని కోరారు. జీవో 52ను, ఏక సభ్య కమిషన్‌ను రద్దు చేయని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా తిరిగి మళ్లీ తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న కౌన్సిలర్ మురళి

పెండింగ్ వేతనాలిచ్చే వరకు పోరాటం : సిఐటియు

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

క్లాప్ ఆటో డ్రైవర్లకు పెండింగ్ వేతనాలు చెల్లించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని సిఐటియు నంద్యాల పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ తెలిపారు. క్లాప్ ఆటో డ్రైవర్లకు కనీసవేతనం అమలు, ప్రభుత్వం ఇచ్చే వేతనాలలో కోత విధించరాదని, పిఎఫ్, ఇఎస్ఐ అమలు, పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరన 5వ రోజు శనివారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయనమ ఆట్లాడుతూ రెడ్డి ఏజెన్సీకి చెందిన జనరల్ మేనేజర్ వేతనాలు చెల్లించాలని కోరితే ఆటోలను తీసుకువెళ్తామని, ఉద్యోగాల నుండి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడడం దుర్మార్గమన్నారు. నిజంగా నంద్యాల పట్టణాన్ని క్లీన్‌గా ఉంచేందుకు చిత్తశుద్ధి ఉంటే క్లీన్‌గా ఉంచడం కోసం కృషి చేస్తున్న డ్రైవర్ల వేతనాలు ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ సంకల్పం నినాదంతో రాష్ట్రాన్ని దేశంలో ఆదర్శంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో చేపడితే ప్రస్తుత ఏజెన్సీలు అందుకు విరుద్ధంగా పనిచేస్తూ క్లాప్ ఆటో డ్రైవర్లకు సరైన వేతనాలు చెల్లించడం లేదన్నారు. నెలల తరబడి పెండింగ్లో పెట్టడం వలన డ్రైవర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.10,600 చెల్లిస్తే ఆటో డ్రైవర్లకు కేవలం రూ.8270 మాత్రమే చెల్లిస్తున్నారని, పది నెలలవున్నా పిఎఫ్ అమౌంట్‌ను చెల్లించడం లేదన్నారు. క్లాప్ ఆటో డ్రైవర్ కు ఏమైనా జరిగితే వారి కుటుంబాన్ని ఆదుకునే పరిస్థితుల్లో ఎవరూ లేరన్నారు. ఇప్పటికైనా క్లాప్ డ్రైవర్ల సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్‌చేశారు. రెండు నెలల వేతనం వెంటనే చెల్లించాలని, లేనిపక్షంలో ఆటోలను బయటకు తీసే ప్రసక్తే లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో క్లాప్ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

నిరసన చేపడుతన్న నాయకులు, క్లాప్ ఆటో డ్రైవర్లు

మాట్లాడుతున్న అధికారి

క్రీడలతోనే ఆరోగ్యం, ఆనందం

పాణ్యం : క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం, ఆనందం లభిస్తుందని ఎంపిపి హుస్సేన్ బీ తెలిపారు. శనివారం పాణ్యంలోని ప్రభుత్వ పాఠశాల మైదానంలో జగనన్న క్రీడా నియోజక వర్గ సంబరాలు జరిగాయి. కార్యక్రమంలో సర్పంచి పల్లవి, వైసిపి నాయకులు సూర్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపిపి వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం జిలానీ బాషా, పిడి నాగన్న, చంద్రావతమ్మ తదితరులు పాల్గొన్నారు. చివరగా విజేతలకు బహుమతులు అందించారు.

అమ్మాయి వివాహానికి ఆర్థికసాయం

ఆళ్లగడ్డ : పట్టణంలోని రామలక్ష్మి కాలనీలో నివాసం ఉంటున్న షేక్ చాంద్ బాషా కుమార్తె వివాహ ఖర్చులకు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రా రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఆర్థిక సహాయం అందజేశారు. పాలసాగరం రాజారెడ్డి, కాంట్రాక్టర్ నజీరు, సిమెంట్ రసూల్, సద్దాంలు రూ. 5 వేలు చాంద్ బాషాకు అందజేశారు.

శబరిమలకు బయల్దేరిన అయ్యప్ప భక్తులు

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కొలిమిగండ్ల నుండి 12 మంది అయ్యప్పమాల ధారులు శనివారం శబరిమలకు బయలుదేరారు. గొర్రెల పెంపకదారుల సంఘం జిల్లా డైరెక్టర్ బి.జయరాముడు యాదవ్(గురుస్వామి) ఆధ్వర్యంలో స్వాములు పేరం సూర్యనారాయణ రెడ్డి, పేరం నందకిషోర్ రెడ్డి, పేరం నాని పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు మండల దీక్ష పూర్తయిన సందర్భంగా ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయలుదేరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పేరం బ్రదర్స్ పేరం సత్య నారాయణ రెడ్డి, పేరం ఆదినారాయణ రెడ్డి, పేరం బయపురెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, పల్లె సుదర్శన్ రెడ్డి, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప భక్తులు

సీమ అభివృద్ధిని అడ్డుకుంటున్న బాబు : ఎమ్మెల్సీ

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఇషాక్ బాషా

ప్రజాశక్తి నంద్యాల కలెక్టరేట్

రాయలసీమ అభివృద్ధిని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడ్డుకుంటున్నారని ఎమ్మెల్సీ ఇసాక్ బాషా విమర్శించారు. శనివారం ఎమ్మెల్యే నివాసంలో మార్కెట్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, దృశ్య కళల డైరెక్టర్ సునీత అమృతరాజు, డా,రవికృష్ణ, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్ మాజీ మున్సిపల్ చైర్మన్ కైపా రాముడు మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ శవళి, మాజీ కౌ న్సలర్ అమతరాజ్‌లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధిని కాంక్షిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మూడు రాజధానుల ఏర్పాటు చేయడానికి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రజలందరు స్వాగతిస్తుంటే అందుకు భిన్నంగా చంద్రబాబు నాయుడు వ్యవహరించడం దారుణమన్నారు. కర్నూలు పర్యటనలో రాయలసీమ యువజన విద్యార్థి సంఘాల నాయకులను తన గూండాలతో, కార్యకర్తలతో విచక్షణారహితంగా కొట్టించడం దారుణమన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి పతనం ఖాయమాన్నారు. **బనగానపల్లె :** రాయలసీమ ద్రోహి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి విమర్శించారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బనగానపల్లె పట్టణంలో 4 వేల మంది పేదలకు ఇచ్చే ప్రభుత్వ స్థలాలను ఇవ్వకుండా న్యాయస్థానాలకు వెళ్లి అడ్డుపడుతున్నది టిడిపి నాయకులు కాదా అని ప్రశ్నించారు. ఎవరు ఏమి చేశారో ప్రజలు గమనిస్తున్నారని, ప్రజల పక్షాన, ప్రజా సమస్యల మీద పోరాటం చేయాల్సింది పోయి అసభ్యకరమైన దూషణలు చేయడం మంచి సంస్కృతి కాదని చెప్పారు. **ఆళ్లగడ్డ :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కర్నూలు జిల్లా పర్యటన నేపథ్యంలో చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని, జిల్లా ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి, వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి, రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్, కౌన్సిలర్ గోట్లురు సుధాకర్ రెడ్డిలు అన్నారు. ఎమ్మెల్యే గంగుల కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో మాదం చెన్నయ్య పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లా పర్యటన నేపథ్యంలో చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని, జిల్లా ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని లేదంటే సీమ ద్రోహిగా మిగులుతారని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. కొలిమిగుండ్లలోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. సమావేశంలో వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి, మీర్జాపురం సర్పంచి లాయర్ మహేశ్వర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఎస్‌వి కృష్ణారెడ్డి, యాపర్ల వెంకటేశ్వరరెడ్డి, కె.తిమ్మారెడ్డి, నందిపాడు సర్పంచి గురివిరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

స్వచ్ఛమైన నీటిని అందించడమే లక్ష్యం

సర్పంచి మందాల రాధికా శివారెడ్డి

శిరివెళ్ల : ప్రతి ఇంటికి గ్రామీణ నీటిపారుదల శాఖ నుండి స్వచ్ఛమైన నీటిని అందించడమే జల్ జీవన్ పథకం లక్ష్యమని సర్పంచి మందాల రాధిక శివారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని వీరారెడ్డి పల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో శనివారం జల్ జీవన్ పథకంపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీటి వల్ల సంభవించే అనారోగ్య పరిస్థితులకు అడ్డుకట్ట వేసేందుకే కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్‌ను తీసుకొచ్చిందని పేర్కొన్నారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలలో అమలవుతున్న జగనన్న గోరుముద్ద పథకాన్ని సర్పంచి తనిఖీ చేసి నాణ్యత పాటించాలని సూచించారు. సచివాలయ కార్యదర్శి వెంకట రాయుడు, వాలంటీర్లు రామాంజి, రమణ, రసూల్, లక్ష్మి, తిమ్మదాసు, సుధీర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, జల్ జీవన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సర్పంచి

బహుమతులను ప్రదానం చేస్తున్న అంబాల ప్రభాకర్ రెడ్డి

కబడ్డీ విజేతగా వెలుగోడు జట్టు

ప్రజాశక్తి - వెలుగోడు

కబడ్డీ విజేతగా వెలుగోడు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థుల జట్టు నిలిచింది. మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు దాత వైసిపి మండల అధ్యక్షులు అంబాల ప్రభాకర్ రెడ్డి రూ. పదివేల నగదును శనివారం అందజేశారు. అంబాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి రూ. 25 వేల ఆర్థిక సాయం అందజేసి శుక్రవారం పోటీలను ప్రారంభించారని తెలిపారు. 50 జట్లు రెండు రోజులపాటు జరిగిన కబడ్డీ పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. విజేతలుగా నిలిచిన వారందరికీ దాతల సహాయంతో బహుమతులను అందజేస్తున్నామన్నారు. రెండవ బహుమతి విజేత జిల్లా పరిషత్ పాఠశాల రుద్రవరం, దాత లిటిల్ ఏంజెల్స్ కరస్పాండెంట్ ఇమ్మానియేల్ రూ 8 వేలు, మూడవ బహుమతి విజేత జిబిఎం పాఠశాల వెలుగోడు, దాత ఎంపీపీ రమేష్ రూ 6 వేలు, నాల్గో బహుమతి విజేత లిటిల్ పాఠశాల వెలుగోడు, వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల జైపాల్ రూ 5 వేలు, ఐదవ బహుమతి విజేత జిల్లా పరిషత్ పాఠశాల గిరిజన, దాత జడ్పీటీసీ అమీరున్ బి రూ 4 వేలు, ఆరో బహుమతి విజేత జిల్లా పరిషత్ పాఠశాల తిమ్మాపురం, దాత ఆర్ ఎం పి నాగేశ్వర రూ 3 వేలు, ఏడవ బహుమతి విజేత జిల్లా పరిషత్ పాఠశాల బండి ఆత్మకూరు, దాత సింగిల్ విండో ప్రెసిడెంట్ వంగాల నాగేశ్వర్ రెడ్డి రూ 2,500 ఎనిమిదో బహుమతి విజేత జిల్లా పరిషత్ పాఠశాల ఉర్దూపాడు దాత చక్రవర్తి నాయక్ మెన్స్ వేర్ గెలుపొందిన వారికి ప్రదానం చేశారు. మదీనా షంషేర్ అలీ, బ్యూడావన్ పాఠశాల కరస్పాండెంట్ ప్రయాజ్ అలీ, పిడి సురేష్ నాయుడు, ఉపాధ్యాయులు ఖుంధం పాల్గొన్నారు.

కాచింతలలో లక్ష మందికి అన్నదానం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణ శివార్లలో ఉన్న కాచింతల క్షేత్రంలో ఈ నెల 21న కార్తీక కడ సోమవారాన్ని పురస్కరించుకొని లక్ష మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు బిజేటి రంగేశ్వరరెడ్డి తెలిపారు. శనివారం కాచింతల చిత్రంలో ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక కడ సోమవారం సందర్భంగా కాశీ విశ్వేశ్వర స్వామి, అన్నపూర్ణాదేవి అమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు గురికాకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులకు వినోదం కోసం రేలారే రేలా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వక్తలచే ఉపన్యాస కార్యక్రమం ఉంటుందని చెప్పారు.

పలుకూరు వాసికి జాతీయ స్థాయి సేవా పురస్కారం

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని పలుకూరు గ్రామానికి చెందిన జెకెబర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జెఎస్ఎస్ బ్రహ్మానందచారి శ్రీసాయి భారత్ జాతీయ స్థాయి సేవా పురస్కారాన్ని అందుకున్నారు. చిలకలూరిపేటకు చెందిన జయ జయ సాయి ట్రస్ట్ వారు వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో నిర్వహించిన వేడుకల్లో ట్రస్ట్ అధ్యక్షుడు పూసపాటి బాలాజీ, నరసరావుపేట స్పెషల్ జుడీషియల్ కోర్టు జడ్జి షేక్ మహబూబ్ సుభాని చేతుల మీదుగా జెఎస్ఎస్ బ్రహ్మానంద ఆచారికి జాతీయ సేవా పురస్కారాన్ని అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో మనం ఫౌండేషన్ అధ్యక్షుడు లాయర్ చక్రవర్తి, విశ్వ జనని ఫౌండేషన్ అధ్యక్షుడు బి బ్రహ్మానందం, కవి రంగిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు. దాదాపు 900 సేవా కార్యక్రమాలు పూర్తి చేసినందుకు ఈ పురస్కారం వచ్చిందని బ్రహ్మండచారి తెలిపారు. ఈ స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తాననితెలిపారు.

పేదల ఇంటి వద్దకే ప్రభుత్వ పథకాలు

- ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

రాష్ట్రంలో పేదల ఇంటి వద్దకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు వస్తున్నాయని శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కడమల కాలవ గ్రామంలో సర్పంచ్ మేరీ పుష్పాంజలి వైస్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రాగల వెంకటరమణ, రాగలబాబు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం చేపట్టారు. ఎమ్మెల్యే శిల్పా ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వారు పొందిన ప్రభుత్వ లబ్ధిని వివరించారు. గ్రామంలోని గ్రంధాలయాన్ని పరిశీలించి తన వంతు సహాయం ప్రభుత్వ ద్వారా అందిస్తానని తెలిపారు. మధ్యాహ్నం ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన దరఖాస్తులు రావడంతో హౌసింగ్ ఏఈతో ఎమ్మెల్యే మాట్లాడి ప్రతి ఒక్కరికి పక్కా గృహం మంజూరు అయ్యేలా చేయాలని ఆదేశించారు. ఇంటి స్థలాలు, నష్టపరిహారం వంటి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు డి చిన్న సంజీవరెడ్డి, మండల కన్వీనర్ బారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఏసురత్నం, రాగాల వెంకటేశ్వర్లు, పిట్టం పెద్ద రామ సుబ్బారెడ్డి, రమణయ్య పల్లె సోమశేఖర్ రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజలు పాల్గొన్నారు.

పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

రాయలసీమ ద్రోహి చంద్రబాబు

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ ద్రోహి అని రాయలసీమ ప్రజలు క్షమించరని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. కడమలకాల గ్రామంలో విలేకరుల సమావేశములో సర్పంచి మేరీ పుష్పాంజలి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు డి చిన్న సంజీవరెడ్డి, వైస్ ఎంపీపీ రాగాల వెంకటరమణ, వైసిపి కన్వీనర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఆయన మాట్లాడారు. చంద్రబాబు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి రాయలసీమకు ఏమి చేశాడని ప్రశ్నిం చారు.

ఐక్యతను పెంచే కార్యక్రమాలు అవసరం : ఎస్పి

నంద్యాల కలెక్టరేట్ : కార్తీక వనభోజనం లాంటి కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతకు, పరస్పర అవగాహనకు ఉపయోగ పడతాయని జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి అన్నారు. పోలీస్ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో కార్తీక మాస వనభోజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. పోలీస్ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షులు జి.శాంతకుమారి, సెక్రటరీ జె.నరసింహ, అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ దేవి, ఆఫీస్ సూపరింటెండెంట్ ఖాదర్ వలీ, డిపిఓ సిబ్బంది ఆధ్వర్యంలో మొదట వన దేవత విగ్రహానికి జిల్లా పోలీస్ ఆఫీస్ (డిపిఒ) నుండి ఊరేగింపుగా కార్తీక వనభోజన కార్యక్రమాల వద్దకు తీసుకెళ్లారు. అనంతరం మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ (డిపిఒ) ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో నంద్యాల టౌన్ డిఎస్పి ఎస్.మహేశ్వర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సిఐ దస్తగిరి బాబు, ఎస్ఐ ఎస్.సూర్యమౌళి, పోలీస్ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రగూడూరులో చిరుత సంచారం

ప్రజాశక్తి - పాములపాడు

పాదముద్రికలను పరిశీలించిన

మండల పరిధిలోని ఎర్రగూడూరు గ్రామ శివారులో చిరుతపులి సంచరించడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. ఎర్రగూడూరు గ్రామ శివారులో తమలపాకు తోట నుంచి కర్నూలు-గుంటూరు జాతీయ రహదారి దాటుతుండగా పాముల పాడుకు చెందిన ఓ వ్యక్తికి చిరుతపులి తారసపడింది. దీంతో గ్రామస్థులు వెంటనే పాములపాడు పోలీసులకు సమాచారం అందించారు. పాములపాడు హెడ్ కానిస్టేబుల్ ఎర్రన్న చిరుత పులి సంచారంపై వెలుగోడు అటవీ రేంజ్ అధికారి శ్రీకాంత్ కు సమాచారం అందించారు. వెలుగోడు అటవీ రేంజ్ అధికారి ఆదేశాల మేరకు ఎఫ్‌బీవో వెంకటేశ్వర్లు, పోలీసులు ఎర్రగూడూరు శివారులోని పంట పొలాల్లో చిరుతపులి పాదముద్రికలను పరిశీలించారు. చిరుతపులి సంచారంపై ఎలాంటి ఆందోళన చెందవద్దని అటవీశాఖ అధికారులు సూచించారు.

మద్దిలేటి స్వామి ఆలయానికి రూ.6. 34 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి దర్శన టికెట్లు, లడ్డు ప్రసాదము, రూముల బాడుగల వంటి వివిధ వస్తువుల రూ. ఆరు లక్షల 340 ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి (ఈవో) పాండురంగారెడ్డి శనివారం తెలిపారు. ఆలయ పునర్నిర్మాణం కోసం హైదరాబాద్ పట్టణానికి చెందిన కొమ్ము మద్దిలేటి ఆయన సతీమణి కొమ్ము సుజాత రూ.1,00,016 విరాళం ఇచ్చినట్లు తెలిపారు. స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులు కోవేద్ విధులు తప్పక పాటించాలని ఆయన తెలియజేశారు.

పురుగు మందుల దుకాణాని ఎడిఎ తనిఖీ

ప్రజాశక్తి - పాములపాడు

మండల కేంద్రంలోని భాగ్యలక్ష్మి ట్రేడర్స్ పెస్టిసైడ్ షాపును ఆత్మకూరు ఏడిఏ ఆంజనేయ, ఏవో పనిశ్వర్ రెడ్డి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మందుల రికార్డులను పరిశీలించారు. అనుమతులు లేని రూ.67350 విలువ గల పురుగుల మందులను సీజ్ చేశారు. అనుమతులు లేని ఎరువులను, పురుగుల మందులను విక్రయిస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. నిబంధనల ప్రకారం రైతులకు ఎరువులను పురుగుల మందులను విక్రయించాలని, అనుమతుల్లేని మందులోనివిక్రయిస్తే సీజ్ చేయడం ఆయన హెచ్చరించారు.

సమన్వయంతో మండలాభివృద్ధికి కృషి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - పాములపాడు

సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు సమన్వయంతో పని చేసి మండల అభివృద్ధికి పాటుపడాలని ఎంపీడీవో నాగ శివ లీల అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ సరోజినీ వర్జినియ అధ్యక్షన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, ఎంపిటీసీలు, సర్పంచులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నాగ శివలీల మాట్లాడారు. అనంతరం మూడు నెలల ప్రగతి నివేదికను అధికారులు చదివి వినిపించారు. డిప్యూటీ తహశీల్దార్ వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సర్వేను గ్రామాలలో మూడు విడుతలగా చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సర్వే పూర్తయిందంటే రైతుల పేరు మీదికి స్థిరస్థాయిగా భూములు ఎక్కుతాయన్నారు. ఎంఈఓ బాలాజీ నాయక్ మాట్లాడుతూ పాఠశాలలలో మధ్యాహ్నం

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ

భోజనం కొత్త మెనూ వచ్చిందని దాని ప్రకారం భోజనం పిల్లలకు పెట్టడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు పరిశీలించాలన్నారు. మండల వ్యవసాయ అధికారి పణీశ్వరరెడ్డి రైతు భరోసాల కేంద్రాల ద్వారా వచ్చే విత్తనాలను ఎరువులను వినియోగించుకోవాలన్నారు. అనంతరం ఈవోఆర్‌డి సుమిత్రమ్మ, ఏపీవో విమలమ్మ మాట్లాడారు. ఏపీఎం అనురాధ మాట్లాడుతూ పొదుపు మహిళలకు వచ్చే లోన్లను వినియోగించుకోవాలన్నారు. పశు వైద్యాధికారి భాస్కర్ మాట్లాడుతూ లంపింగ్ స్కిన్ వ్యాధి నుండి 20 పశువులు చనిపోయాయని, వ్యాధి సోకకుండా టీకాలు వేసినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 1962 కు ఫోన్ చేసినట్లయితే అంబులెన్స్ ద్వారా ట్రీట్మెంట్ చేయడం జరుగుతుందన్నారు. కో ఆప్షన్ నెంబర్ ముతుజావలి మాట్లాడుతూ ఉర్దూ పాఠశాలను పదో తరగతి వరకు పొడిగించాలన్నారు. బానుముక్కులలో రైతు భరోసా కేంద్రానికి స్థలాన్ని సూచించాలని వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు కోరారు. అధికారులు సమయ పాలన సర్పంచ్ మౌలాలి కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మాణిక్యమ్మ, భాగ్యమ్మ, వనమాల ప్రసాదరావు, ఎంపిటిసిలు బషీర్, అహ్మద్, నాగలక్ష్మమ్మ, మూర్తు జాబి, దర్గాబాయి, రమాదేవి, వైస్ ఎంపీపీ కొండ వరలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

అధిక లోడుతో ప్రయాణం ప్రమాదకరం : ఎస్ఐ

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

అధిక లోడు ప్రయాణికులతో ప్రయాణం ప్రమాదకరం అని కొలిమిగుండ్ల ఎస్సై రమేష్ రెడ్డి అన్నారు. శనివారం ఆటోలలో అధికలోడుతో కూలీలను.ప్రయాణికులను తీసుకువెళ్లే సమయంలో ప్రమాదాలు జరిగితే ప్రమాదం ఉందని, పరిమితి ప్రకారం ప్రయాణీకులను తీసుకువెళ్లాలని ఎస్ఐ ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. లేకపోతే కేసు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఘనంగా ఆంధ్రప్రగతి రైతు సేవా సహకార వారోత్సవాలు

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు ఆంధ్ర ప్రగతి రైతు సేవా సహకార సంఘం వారోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రిష కమిటీ చైర్మన్ చౌడయ్య వారోత్సవాల జెండాను ఆవిష్కరించారు. రైతులు రుణాలు సకాలంలో చెల్లించి సహకార సంఘాన్ని అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమములో సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.లక్ష్మణ్ నాయక్, క్యాషియర్ శ్రీనివాసులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - చాగలమర్రి

18 ఏళ్లు నిండిన యువతి,యువకులు తమ ఓటు హక్కుకై దరఖాస్తు చేసుకోవాలని ఇన్చార్జ్ తహశీల్దారు విజయ్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల శని, ఆది వారాల్లో ఓటు హక్కు నమోదుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓట్ల కొత్త ముసాయిదా జాబితా ఉంచామని,ఓటు కల్గిన వారు ఏవైన మార్పులు,చేర్పుల కోసం,ఓటర్ల జాబితాలో తప్పొప్పులు సరిచేసుకొనే అవకాశం కల్పించామన్నారు.

రుద్రవరంలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం మేజర్ పంచాయతీలోని బెస్త కాలనీ, ఎస్సీ కాలనీలో శనివారం పారిశుధ్య పనులు చేపట్టినట్లు సర్పంచి బైరి విజయలక్ష్మి తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ వైసిపి నాయకుడు బైరి బ్రహ్మం ఆధ్వర్యంలో బెస్త కాలనీ, ఎస్సీ కాలనీలో సైడు కాలువలలో, రోడ్లపై పేరుకుపోయిన మట్టిని పారిశుధ్య కార్మికుల చేత తొలగించి శుభ్రం చేయించామన్నారు. తొలగించిన మట్టిని ట్రాక్టర్ల ద్వారా గ్రామ వెలుపలకు తోలించామన్నారు. శుభ్రం చేసిన చోట బ్లీచింగ్ పౌడర్, సున్నము, వేస్ట్ ఆయిల్, క్రిమిసంహారక మందును చల్లించినట్లు తెలిపారు. ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచి కోరారు.

విద్యా సంస్థల బంద్

చాగలమర్రి : కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వినతి పత్రాన్ని ఇచ్చేందుకు వెళ్ళిన విద్యార్థి నేతలపై జరిగిన దాడికి నిరసనగా చాగలమర్రి మండలం లో రాయలసీమ విద్యార్థి సంఘాల జేఏసి నాయకుల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బందుకు పిలుపు నిచ్చారు. చాగలమర్రి పట్టణం లోని కళాశాలలు,ఉన్నత,ప్రాథమిక పాఠశాలల వద్దకు వెళ్ళి ప్రశాంత వాతావరణం లో శనివారం పాఠశాలలను మూయించి వేసారు.కార్యక్రమం లో రాయలసీమ విద్యార్థి సంఘాల జేఏసి నాయకులు జయరాజ్, సుందర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

పొదుపులక్ష్మి మహిళలకు అవగాహన సదస్సు

ప్యాపిలి : మండల సమాఖ్య భవనంలో పొదుపులక్ష్మీ మహిళలకు ఏపిఎం కృష్ణమూర్తి, ఆంజనమ్మల ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ఎమ్మెస్ఈసీ సభ్యులకు విజన్ బిల్డింగ్ అవగాహన కల్గించారు. ఇందులో భాగంగా శనివారం వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఏసీలు, వివోఏలు ఈసీ మెంబర్స్ పాల్గొన్నారు.

గుండం ఆంజనేయస్వామికి జడ్పి చైర్మన్ పూజలు

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కార్తీకమాసం సందర్భంగా కోరుమానుపల్లె గ్రామంలో వెలిసిన గుండం ఆంజనేయస్వామిని జడ్పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి శనివారం దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి, ఎస్వి కృష్ణారెడ్డి, పులి రామర్నాథ్ రెడ్డి, పెద్దిరెడ్డి రామసుబ్బారెడ్డి, లాయర్ మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోని హౌసింగ్ కాలనీల్లో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను ఎంపీడీవో సుబ్బరాజు, ఆర్డబ్ల్యూఎస్ సుబ్రహ్మణ్యం, పిఆర్ఏఈ అన్వర్ హుస్సేన్‌లు శనివారం పరిశీలించారు. 'హౌసింగ్ డే'లో భాగంగా కొలిమిగుండ్ల, చింతలాయపల్లి గ్రామాలకు కేటాయించిన కాలనీలోని ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొలిమిగుండ్ల లే అవుట్‌కు సంబంధించి మొత్తం 330 ప్లాట్స్, అందులో 96 మంజూరయ్యాయని,వీటిలో 40 బిబిఎల్, 50 బిఎల్, 2 ఆర్ ఎల్, 4 ఆర్‌సి స్టేజెలో ఉన్నాయని చెప్పారు. చింతలాయపల్లి లే అవుట్‌కు సంబంధించి 170 ప్లాట్స్ అందులో 33 ఇల్లు మంజూరు కాగా 3 బిఎల్, 30 బిబిఎల్ స్టేజ్‌లో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ మద్దిలేటి, ఎఈపిఆర్ అన్వర్ హుస్సేన్, ఇంఛార్జి ఏపిఎం మద్దిలేటి, ఏపీవో గంగన్న, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ శ్రీవాణి, గణేష్, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ సురేంద్ర, శివ ప్రసాద్, కంప్యూటర్ ఆపరేటర్ అశోక్ కుమార్ రెడ్డి, వాలంటీర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

1,100 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

- ఆరుగురిపై కేసు నమోదు

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని మీరాపురంలో అక్రమంగా పిడిఎస్ నిల్వ ఉంచి కర్ణాటక రాష్ట్రానికి తరలించేందుకు లారీలో ఎత్తుతుండగా పోలీసులు దాడులు చేసి 1100 క్వింటాళ్లను పోలీసులు శనివారం స్వాధీనం చేస్తున్నారు. లారీని సీజ్ చేశారు. ధర్మవరం గ్రామానికి చెందిన రాజశేఖర్, బనగానపల్లెకు చెందిన శేషాద్రిలు వివిధ గ్రామాలలో రేషన్ బియ్యాన్ని పోగు చేసి కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తున్నారని సమాచారం రావడంతో దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రామిరెడ్డి తెలిపారు. ధర్మవరానికి చెందిన రాజశేఖర్ బనగానపల్లికు చెందిన శేషాద్రితో పాటు మరో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గాలేరు నగరి కాలువలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని రవ్వలకొండ సమీపంలో ప్రమాదవశాత్తు గాలేరు నగరి కాలువలో పడి వడ్రంగి వెంకటేశ్వర్లు (70) మృతి చెందినట్లు ఎస్సై రామిరెడ్డి శనివారం తెలిపారు. వివరాలు.. వరంగల్ జిల్లా చల్వాయి మండలం గోవిందరావుపేటకు చెందిన వడ్రంగి వెంకటేశ్వర్లు రవ్వలకొండను చూసేందుకు వచ్చారు. సమీపంలోని గాలేరు నగరి కాల్వలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



మృతి చెందిన వడ్రంగి వెంకటేశ్వర్లు

ప్రతి ఒక్కరికీ పరీక్షలు నిర్వహించాలి

- జిల్లా అధికారి డాక్టర్ ఎంఎస్‌వి కె.బాలాజీ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపునకు ఇంటింటికి తిరిగి సర్వే చేయాలని, ఇంటిలో ఉన్న ప్రతి ఒక్కరికి కుష్టు వ్యాధి పరీక్ష నిర్వహించాలని కుష్టు వ్యాధి నివారణ జిల్లా అధికారి డాక్టర్ ఎంఎస్‌వి కె.బాలాజీ సిబ్బందిని ఆదేశించారు. శనివారం నంద్యాల పట్టణంలోని వివిధ పట్టణ ఆరోగ్యకేంద్రాల పరిధిలో జరుగుతున్న కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. సర్వే చేస్తున్న ఆశాలకు, వాలంటీర్‌లకు ఆయన పలు సూచనలు చేశారు. సర్వేలో వచ్చిన అనుమానిత కేసులను ఏ రోజుకారోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపించి డాక్టర్ చేత పరీక్ష చేయించి నిర్ధారించాలన్నారు. కుష్టు వ్యాధి కేసులయితే ఆ వ్యక్తి సమాచారం, అనుమానిత కేసుల జాబితా రోజువారీగా గ్రామీణ, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉంచాలని తెలిపారు. కార్యక్రమంలో ఇతర అధికారులు టి.విజయ కుమార్, పారామెడికల్ అధికారి టి.చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ పారామెడికల్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

అధికారులు ప్రజాప్రతినిధులకు సహకరించాలి : జడ్పిటిసి

ప్రజాశక్తి - కొత్తపల్లి

అధికారులు ప్రజా ప్రతినిధులకు సహకరించి మండల అభివృద్ధికి తోడ్పాటునందించాలని జడ్పిటిసి సోముల సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కుసుమలత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపల్లి మండలంలో పలు గ్రామాల్లో పనిచేస్తున్న ప్రభుత్వాధికారులు తమ గ్రామాల్లో జరుగుతున్న ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజా ప్రతినిధులకు తెలియకుండా రాజకీయం చేయడం సరికాదన్నారు. అధికారులు రాజకీయాలు చేస్తే అభివృద్ధి జరగాల్సిన మండలం అభివృద్ధికి నోచుకోక మండల ప్రజలు ఇబ్బందులకు గురవుతారన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులను గుర్తించి ప్రతి అధికారి కలుపుకొని పోతే అభివృద్ధి

మాట్లాడుతున్న ఎంపీపీ

జరుగుతుందన్నారు. చెంచుగూడెంలలో ఉన్న పాఠశాలల్లో నేటికీ చెంచు చిన్నారులకు కనీసం అక్షరాలు కూడా రాని చిన్నారులు ఉన్నారని అలాంటి పాఠశాలలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. హౌసింగ్‌లో గోల్మాల్ జరుగుతుందని కొంతమందికి గృహాలు రాకున్నా వచ్చాయని ఆన్లైన్లో చూపించడంతో నిజమైన లబ్ధిదారులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. 11.45 గంటలకు ప్రారంభమైన సర్వసభ సమావేశం మధ్యాహ్నం 2.15 గంటలకు ముగిసింది. ఆలస్యంగా ప్రారంభమై త్వరగా ముగించడంపై సమావేశం తూతూ మంత్రంగా ముగిసిందని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ ప్రభాకర్, ఐటీడీఏ స్పెషల్ ఆఫీసర్ కేజీ నాయక్, ఈవోఆర్‌డి శ్రీనివాసులు నాయుడు, డిప్యూటీ తహసిల్దార్ మనోహర్, వైద్యాధికారులు వినోద్ కుమార్, సౌజన్య, వ్యవసాయ అధికారి మహేష్, ఎఫ్‌డిఓ భరత్లాల్ నాయక్, ఎంఈఓ శ్రీరాములు, వైస్ ఎంపీపీ సింగారం రంగా, చిమ్మె జయమ్మ, ఎంపీటీసీలు శివన్న, ముబీనా బేగం, బాలరాజ్, అల్లి బాష, సర్పంచులు శోభలత, జమీలాబి, చంద్రశేఖర్ యాదవ్, మారెన్న, విజయ్ కుమార్, నిత్య లక్ష్మీదేవి, కోఆప్షన్ నెంబర్ మహమ్మద్ గౌస్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబు అక్కసుతో మాట్లాడున్నారు

నందికొట్కూరు ఎమ్మెల్యే తొగూరు ఆర్థర్

ప్రజాశక్తి - జూపాడుబంగ్లా

గో బ్యాక్ అన్నందుకు చంద్రబాబుకు కోపం వస్తే.. అన్యాయానికి గురైన ప్రాంత ప్రజలకు ఇంకెంత కోపం రావాలని నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. శనివారం బేడ బుడగజంగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్థర్ మాట్లాడుతూ చంద్రబాబు తన పార్టీ పేరు తిట్లు, దుషణలు, పచ్చి బూతుల పార్టీగా మార్చేశాడని మండిపడ్డారు. చంద్రబాబు మాట్లాడినది ఆవేశంతో కాదు... అక్కసుతో మాట్లాడారని అన్నారు. కర్నూలు సభలో చంద్రబాబు పోలీసుల్ని, అధికారుల్ని, ప్రజల్ని కూడా బెదిరించాడని తెలిపారు. మూడు ప్రాంతాలకూ న్యాయం చేయాలన్న కోరిక చంద్రబాబుకు లేక పోవటం దుర్మార్గం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నాయకులు చెరుకుచర్ల రఘురామిరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

అనంతరం బేడ, బుడగ జంగాలపై నియమించిన జెసి శర్మ కమిషన్ నివేదికను వెంటనే ఆమోదించి బుడగ జంగాలను ఎస్సీలుగా గుర్తిస్తూ చట్టబద్ధత కల్పించాలని ఆ సంఘం నాయకులు నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్‌ను కోరారు. శనివారం నిర్వహించిన బేడ బుడగ జంగాల వనమహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యేకు వారు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బాలస్వామి, సుదర్శన్, జమ్మన్న, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆర్థర్‌కి వినతి పత్రం ఇస్తున్న బేడ, బుడగ జంగాల నేతలు

'ఉపాధి హామీ'పై సామాజిక తనిఖీ

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

నంద్యాల పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో ప్రజావేదిక నంద్యాల ఎంపీడీవో భాస్కర్ అధ్యక్షతన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ శనివారం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం కింద 2020- 21, 2021-22 వరకు ఆర్థిక లావాదేవిలకు, 15, 16 రౌండ్ల రౌండ్ సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఉపాధి హామీ, పంచాయతీ రాజ్, ఫారెస్ట్, యస్ఈఆర్‌పి, స్కూల్ ఎడ్యుకేషన్, ఆర్డబ్ల్యూఎస్,యస్, అనిమల్ హస్బెండ్రి, హౌసింగ్, వివిధ శాఖలు ఖర్చు పెట్టిన మొత్తం రూ.153133729 కోట్ల నిధులకు జిల్లా సోషల్ ఆడిట్ అధికారులు డ్వామా పిడి బాలచంద్రారెడ్డి, బాలాజీ నాయక్‌ల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. గ్రామాల వారీగా ఫీల్డ్ అసిస్టెంట్లు, అధికారుల నుండి సమాచారాన్ని నమోదు చేసుకున్నారు. రూ.15 కోట్లు నిధులు ఖర్చు పెట్టిన వివిధ శాఖల సోషల్ ఆడిట్ వివరాలు అధికారులు తెలుపగా వాటిలో కేవలం 15 వేల రూపాయలకు మాత్రమే సరైన ఆధారాలు లేవని సోషల్ ఆడిట్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు టీటీలు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం సమీపంలో వెలసిన శ్రీవాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. కార్తీక మాసం కావడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘనంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు గోపి శర్మ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామికి విశేష పూజలు నిర్వహించారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మధుసూదనరెడ్డి, లింగం వెంకట రంగనాయకుల శెట్టి, భక్తులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య పోరాటంలో మహిళల పాత్ర ఉన్నతమైనది

ప్రజాశక్తి - నంద్యాల

స్వాతంత్ర్య పోరాటంలో పోరాడిన మన దేశ మహిళల పాత్ర ఎంతో ఉన్నతమైనదని, వారిని గ్రంధాలయ వారోత్సవాల భాగంగా స్మరించుకోవడం ఎంతో గర్వకారణమని పలువురు మహిళలు పేర్కొన్నారు. 55వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళా దినోత్సవం గ్రంధాలయాధికారి ఎస్ .రాధా బాయి అధ్యక్షతన స్థానిక గ్రంధాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ, సరోజినీ నాయుడు, ఝాన్సీ లక్ష్మీ బాయి చిత్రపటాలకు పూలమాలతో నివాళర్పించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శివ లక్ష్మీ, బి.రేణుక మాట్లాడారు. ఆధునిక కాలంలో స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిని ఎలా ఎదుర్కోవాలో దిశా చట్టం గురించి మాట్లాడారు. అనంతరం విజేతలకు బహుమతులను బహూకరించారు. కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థినీ విద్యార్థులు, గ్రంధాలయ సిబ్బంది రికార్డ్ అసిస్టెంట్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. **కోవెలకుంట్ల :** గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. అరుణకుమారి పేర్కొన్నారు. గ్రంథాలయ ఇన్చార్జ్ పి.రామదాసు పర్యవేక్షణలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పి.జగన్, నాగయ్య, రాధాకష్ణమూర్తి మరియు పాఠకులు పాల్గొన్నారు. **శిరివెళ్ల :** శిరివెళ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్, మండల ప్రజా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పలు రకాల క్రీడా పోటీలతో పాటు కవిత్వ పోటీలను గ్రంథాలయ అధికారి సౌరెడ్డి నిర్వహించారు. ఉపాధ్యాయులను కె.ఇబ్రహీం, చంద్ర లీల దేవి, సౌజన్య తదితరులను పర్యవేక్షకులుగా నియమించారు. విద్యార్థులలో

ఆళ్లగడ్డ : ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

శిరివెళ్ల :విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పోటీ పరీక్షలతో పాటు క్రీడలను నిర్వహించారు. **ఆళ్లగడ్డ :** పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో భారతదేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 105వ జయంతి వేడుకలు గ్రంథాలయ అధికారి బాల తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. గ్రంథాలయ అధికారి బాల తిమ్మారెడ్డి, వెంకటసుబ్బయ్య, డాక్టర్ మద్దిలేటి, మ్యూజికల్ టీచర్ మాధవి లత, ఇంగ్లీష్ ట్రైలర్ లిఖితలు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బాలిక ఉన్నత పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు. **పాణ్యం :** పాణ్యంలోని గ్రంథాలయంలో జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపిపి హుస్సేన్ బీ పాల్గొని మాట్లాడారు. పంచాయితీ కార్యదర్శి అనురాధ, గ్రంథాలయ అధికారిని భాగ్యలక్ష్మి, విజయానికేతన్ విద్యార్థినిలు, ప్రధాన ఉపాధ్యాయురాలు యశోద పాల్గొన్నారు. **గోస్పాడు :** స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయం అధికారి వజ్రాల భవాని ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి గ్రామ సర్పంచి ప్రమీలమ్మ నివాళులర్పించారు. కానిస్టేబుల్ భారతి, డిపిఈపి స్కూల్ కళా సుభాషిని, సచివాలయం కానిస్టేబుల్ స్రవంతి, స్కూల్ హెడ్మాస్టర్ లక్ష్మి, అంగన్వాడి ఉద్యోగస్తులు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. **చాగలమర్రి :** గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని గ్రంథాల యాధికారి రామచంద్రుడు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక ప్రధాన ప్రాథమిక పాఠశాలలో, భారతీ విద్యా మందిరం విద్యార్థులకు నృత ప్రదర్శన నిర్వహించారు. హెచ్ఎం ప్రసాద్,కాంతారావు, సిబ్బంది లాలయ్య పాల్గొన్నారు. **బేతంచర్ల :** మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని జడ్పి ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయుడు హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయ అధికారి మధు శేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థుని లకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, నూర్ అహ్మద్, వెంకట కృష్ణా, మధు, విద్యార్థులు పాల్గొన్నారు. **వెలుగోడు :** గ్రంథాలయాధికారి సుమలత ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ, ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ పద్మావతమ్మ, వెలుగోడు ఉప సర్పంచ్ ముబీనా, మహిళా పోలీసులు రమాదేవి, స్వర్ణలత పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక గ్రంథాలయంలో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి సర్పంచ్ ఎరుకలి సంధ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో విజేతలకు సర్పంచి, పంచాయతీ కార్యదర్శి, జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి సుధాకర్‌ల ఆధ్వర్యంలో బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం కస్తూరిబా పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు సుమలత మాట్లాడారు. **పాములపాడు :** గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయ అధికారి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. **మిడుత్తూరు :** గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఎంపీడీవో నాగశేషాచల రెడ్డి, ఏవో దశరథరామయ్య ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం, వకృత్వం పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎంపిడిఒ, ఎఒ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి శ్రీమతి బి. పరిమళ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మిడుత్తూర్ : విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం